# శుభోదయం

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :02 సంచిక : 102 పేజీలు :08 ఎడిటర్ వి శ్రీనివాసరావు మంగళవారం 01 జులై 2025


అమరావతిలో

# క్వాంటమ్ పార్క్..

ఏపీని టెక్ హబ్‌గా తీర్చిదిద్దుతామన్న సీఎం చంద్రబాబు

- విజయవాడలో క్వాంటమ్ వ్యాలీపై జాతీయ స్థాయి వర్క్‌షాప్
- అమరావతిలో క్వాంటమ్ పార్క్ ఏర్పాటు చేయనున్నట్లు సీఎం ప్రకటన
- ప్రభుత్వంతో చేతులు కలపనున్న టీసీఎస్, ఐబీఎం, ఎల్ అండ్ టీ
- భవిష్యత్ సాంకేతికతను అందిపుచ్చుకోవాలని చంద్రబాబు పిలుపు
- అధునాతన టెక్ కేంద్రంగా అమరావతిని తీర్చిదిద్దుతామన్న సీఎం

రాజధాని అమరావతిని అధునాతన సాంకేతిక కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా ఏపీలోని కూటమి ప్రభుత్వం కీలక అడుగు వేసింది. భవిష్యత్ టెక్నాలజీగా భావిస్తున్న క్వాంటమ్ కంప్యూటింగ్ రంగంలో ఏపీని అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంతో అమరావతిలో క్వాంటమ్ పార్క్‌ను ఏర్పాటు చేయనున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. ప్రభుత్వంతో కలిసి ఈ బృహత్తర ప్రాజెక్టులో పాలుపంచుకునేందుకు టీసీఎస్, ఐబీఎం, ఎల్ అండ్ టీ వంటి దిగ్గజ సంస్థలు ముందుకు రావడం విశేషం. విజయవాడలోని ఓ హోటల్‌లో


2

రాష్ట్ర ప్రభుత్వం సోమవారం 'క్వాంటమ్ వ్యాలీ' అనే అంశంపై జాతీయ స్థాయి వర్క్‌షాప్‌ను నిర్వహించింది.

## లలిత్ మోదీకి సుప్రీంకోర్టులో

# గట్టి ఎదురుదెబ్బ

- -ఫెమా కేసులో ఈడీ విధించిన జరిమానాపై పిటిషన్
- -రూ.10.65 కోట్ల ఫైన్‌ను బీసీసీఐ చెల్లించాలని అభ్యర్థన
- -లలిత్ మోదీ పిటిషన్‌ను కొట్టివేసిన అత్యున్నత న్యాయస్థానం
- -ఇప్పటికే బాంబే హైకోర్టులోనూ ఎదురైన భంగపాటు
- -చట్ట ప్రకారం తనను తాను రక్షించుకోవచ్చన్న ధర్మాసనం

ఐపీఎల్ వ్యవస్థాపకుడు, మాజీ ఛైర్మన్ లలిత్ మోదీకి సుప్రీంకోర్టులో భారీ షాక్ తగిలింది. ఫెమా (విదేశీ మారక ద్రవ్య నిర్వహణ చట్టం) నిబంధనల ఉల్లంఘన కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తనకు విధించిన జరిమానాను బీసీసీఐ చెల్లించేలా ఆదేశించాలంటూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం సోమవారం తోసిపుచ్చింది. దీంతో ఆ జరిమానా భారం లలిత్ మోదీపైనే పడింది.

**అసలేం జరిగింది?**

ఐపీఎల్ ఛైర్మన్‌గా ఉన్న సమయంలో ఫెమా నిబంధనలను ఉల్లంఘించారన్న ఆరోపణలపై లలిత్ మోదీకి ఈడీ రూ.10.65 కోట్ల జరిమానా విధించింది. అయితే, ఈ మొత్తాన్ని బీసీసీఐ చెల్లించేలా ఆదేశించాలని కోరుతూ ఆయన గతేడాది డిసెంబర్‌లో మొదట బాంబే హైకోర్టును ఆశ్రయించారు. తాను ఐపీఎల్ పాలకమండలికి ఛైర్మన్‌గా అధికారిక హోదాలో ఉన్నప్పుడు ఈ వ్యవహారం జరిగిందని, బీసీసీఐ నిబంధనల ప్రకారం సంస్థ ప్రతినిధులు ఎదుర్కొనే చట్టపరమైన ఖర్చులను సంస్థే భరించాలని తన పిటిషన్‌లో పేర్కొన్నారు.


2

## అమెరికాలో రెమిటెన్స్ పన్నుపై ప్రవాస భారతీయులకు ఊరట

-తొలుత ప్రతిపాదించిన 5 శాతం పన్నును 1 శాతానికి తగ్గింపు

-బ్యాంక్, క్రెడిట్/డెబిట్ కార్డు లావాదేవీలకు పూర్తి మినహాయింపు



## ఏపీ కేంద్రంగా క్వాంటమ్

# టెక్నాలజీ విప్లవం

- అమరావతి క్వాంటమ్ వ్యాలీ ద్వారా వచ్చే ఐదేళ్లలో లక్ష ఉద్యోగాల కల్పనే లక్ష్యం
- 50కి పైగా యూనికార్న్‌ల అభివృద్ధి
- చంద్రబాబు సాంకేతిక విప్లవంలో సెకండ్ చాప్టర్ క్యాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీ
- అమరావతి క్యాంటమ్ వ్యాలీ వర్క్ షాప్ లో మంత్రి నారా లోకేశ్

సీఎం చంద్రబాబు సాంకేతిక విప్లవం రెండో చాప్టర్ క్యాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీ అని, ప్రజారాజధాని అమరావతిని దక్షిణాసియాలోనే మొట్టమొదటి క్యాంటమ్ వ్యాలీగా మారుస్తామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. విజయవాడలోని నోవాటెల్ హోటల్ లో నిర్వహించిన అమరావతి క్యాంటమ్ వ్యాలీ వర్క్ షాప్ లో సీఎం చంద్రబాబుతో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఈ వర్క్ షాప్ కు హాజరైన శాస్త్రవేత్తలు, పరిశోధకులు, సాంకేతిక నిపుణులు, విద్యారంగ ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు, ఇతర అధికారులకు స్వాగతం. అమరావతి వర్క్ షాప్-2025కు మిమ్మల్ని స్వాగతించడం గౌరవంగా భావిస్తున్నా. ఇవాళ ఈ సమావేశం దేశంలో అత్యుత్తమ క్వాంటమ్ మేధావుల సమావేశం మాత్రమే కాదు. దేశంలో ఓ కీలక మలుపు కానుంది. భవిష్యత్ లో రాబోయే సాంకేతిక విప్లవానికి సీఎం చంద్రబాబు నేతృత్వం వహించేందుకు సిద్ధంగా ఉన్నారనే సంకేతాన్ని ఇస్తోంది.

2


## గత ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసి వెళ్లింది:

- మంత్రి నారాయణ



మద్యం కేసు..

## చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి మూడు రోజుల పోలీస్ కస్టడీ

-చెవిరెడ్డితో పాటు వెంకటేశ్ నాయుడు పోలీస్ కస్టడీ

-విచారణ కోసం జులై 1 నుంచి 3 వరకు కోర్టు అనుమతి

-ఉదయం 8 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలీసుల విచారణ

ఇదే కేసులో చెవిరెడ్డి కుమారుడు మోహిత్ రెడ్డి బెయిల్ పిటిషన్ తిరస్కరణ


2

## జాతీయ క్రీడల విజేతలకు ఏపీ ప్రభుత్వం భారీ నగదు ప్రోత్సాహకాలు

రాష్ట్ర కీర్తి ప్రతిష్టలను జాతీయ స్థాయిలో ఇనుమడింపజేసిన క్రీడాకారులను ప్రోత్సహించే దిశగా ఏపీలోని కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇటీవల ఉత్తరాఖండ్‌లో నిర్వహించిన 38వ జాతీయ క్రీడా పోటీల్లో సత్తా చాటి పతకాలు సాధించిన క్రీడాకారులకు నగదు ప్రోత్సాహకాలను ప్రకటించింది.

2

## మోదీని నిలదీసే ధైర్యం వారికెక్కడిది:

జగన్, చంద్రబాబులపై వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు

-చంద్రబాబు, జగన్ ఇద్దరూ మోదీకి దాసోహమయ్యారన్న షర్మిల


2

# ఏపీ కేంద్రంగా క్వాంటమ్ టెక్నాలజీ విప్లవం

అమరావతిని దక్షిణాసియాలోనే మొట్టమొదటి క్వాంటమ్ వ్యాలీగా మారుస్తాం

అమరావతిని దక్షిణాసియాలోనే మొట్టమొదటి క్వాంటమ్ వ్యాలీగా మార్చాలనేది మా లక్ష్యం. ఇక్కడ ఆలోచనలు ఆవిష్కరణలుగా, ఆవిష్కరణలు పరిశ్రమలుగా మారేలా ఎకో సిస్టమ్ ను అభివృద్ధి చేయడం జరుగుతుంది. ఇది ఒకరోజు కార్యక్రమం కాదు. ఇది దేశవ్యాప్తంగా ప్రారంభమైన ఉద్యమం. ఇందుకు ఆంధ్రప్రదేశ్ కేంద్ర బిందువుగా నిలవబోతోంది. క్యూబిట్ ఆర్కిటెక్చర్ నుంచి క్రయో ఎలక్ట్రానిక్స్ వరకు, ఆల్గోరిథం అభివృద్ధి నుంచి అంతర్జాతీయ క్వాంటమ్ ప్రమాణాల వరకు మేం పూర్తిస్థాయిలో క్వాంటమ్ సామర్థ్యాన్ని అభివృద్ధి చేస్తాం. దేశంలో అత్యంత అభివృద్ధి చెందిన 156 క్యూబిట్లను కలిగిన ఐబీఎం క్వాంటమ్ సిస్టమ్-2 త్వరలోనే అమరావతిలో అందుబాటులోకి రానుంది. ఇది చాలా గర్వించదగ్గ విషయం.

ఆసియాలో మొట్టమొదటి క్వాంటమ్ ప్రమాణాల టెస్ట్‌బెడ్‌ను ఎన్పీఎల్, ఐఈఈఈ, సీయాక్, ఏడబ్ల్యూఎస్ భాగస్వామ్యంతో ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఐబీఎం, టీసీఎస్, హెచ్ సీఎల్, టెక్ మహీంద్ర వంటి అగ్రగామి సంస్థల సహకారంతో క్వాంటమ్ స్టారప్ ఎకోసిస్టమ్ ను అభివృద్ధి చేస్తాం. ఈ కార్యాచరణకు వ్యూహాత్మక దూరదృష్టి ఉంది. ఇది ప్రధాని మోదీ ప్రకటించిన జాతీయ క్వాంటమ్ మిషన్ కు అనుసంధానంగా, గ్లోబల్ భాగస్వామ్యాలతో నిర్మించడం జరుగుతుంది. ఐఐటీలు, ఐఐఎస్, టోక్యో యూనివర్సిటీల సహకారం తీసుకోవడం జరుగుతుంది.

చంద్రబాబు సాంకేతిక విప్లవం రెండో చాప్టర్ క్వాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీ

సీఎం చంద్రబాబు సాంకేతిక విప్లవం రెండో చాప్టర్ క్వాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీ. చంద్రబాబు మొదటి చాప్టర్ ఐటీ అన్నప్పుడు నేను ఏడో తరగతి చదువుతున్నాను. దక్షిణాసియా క్వాంటమ్ కేంద్రంగా అమరావతి అభివృద్ధి చెందుతుంది. సాఫ్ట్ వేర్ రంగానికి సిలికాన్ వ్యాలీగా అమరావతి క్వాంటమ్ వ్యాలీ అభివృద్ధి చెందుతుంది. చంద్రబాబు విజన్ సాధనకు అనుగుణంగా పనిచేస్తూ ప్రపంచపటంలో అమరావతి క్వాంటమ్ కు చోటు దక్కేలా కృషిచేద్దాం.

ఏపీ బ్రెయిన్ క్యాపిటల్ గా మారుతుంది

సీఎం చంద్రబాబు లాంటి నాయకుడు ఉండటం మన అదృష్టం. విజన్ అంటే ఇప్పుడు వెలాసిటీ, ఇన్నోవేషన్. గ్లోబల్ రేస్ లో చేరడం కాదు.. మనమే దారి చూపాలి. ఫలితంగా ఏపీ బ్రెయిన్ క్యాపిటల్ గా మారుతుంది. క్వాంటమ్ సైన్స్ ను ఇంజనీరింగ్ లోనూ భాగం చేస్తున్నాం. అమరావతిని క్వాంటమ్ టెక్నాలజీలకు కేంద్రంగా మారుస్తాం. ఇన్నోవేటివ్, స్టార్టప్ లకు ఈ క్యాంటమ్ వ్యాలీ పార్క్ ఓ లాంచ్ ప్యాడ్ అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, ఐటీ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటమనేని, ఐబీఎం ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ సందీప్ పటేల్, ఐబీఎం క్వాంటమ్ అడాప్షన్ వైస్ ప్రెసిడెంట్ స్కాట్ క్రోడర్, టీసీఎస్ టెక్నాలజీ, స్టాఫ్ట్ వేర్ అండ్ సర్వీసెస్ ప్రెసిడెంట్ వి.రాజన్న, ఎల్ అండ్ టీ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్, అడ్వైజర్ ఎంపీ సతీశ్, ఏపీ ఉన్నత విద్యామండలి ఛైర్మన్ కే మధుమూర్తి, ఐఐటీ మద్రాస్ డైరెక్టర్ ప్రొఫెసర్ కామకోఠి, తిరుపతి ఐఐటీ డైరెక్టర్ కె.ఎన్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అమరావతిలో క్వాంటమ్ పార్క్

ఈ కార్యక్రమానికి ఐటీ, ఫార్మా, వాణిజ్య, నిర్మాణ రంగాలకు చెందిన పలువురు పారిశ్రామికవేత్తలు, కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సదస్సులో చంద్రబాబు మాట్లాడుతూ, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి నూతన సాంకేతికతను అందిపుచ్చుకోవాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ప్రభుత్వంతో చేతులు కలిపిన టీసీఎస్, ఐబీఎం, ఎల్ అండ్ టీ సంస్థలకు ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా తాను గతంలో సీఎంగా ఉన్నప్పటి అనుభవాలను చంద్రబాబు గుర్తుచేసుకున్నారు. "నేను తొలిసారి సీఎంగా బాధ్యతలు చేపట్టే సమయానికి ఐటీ పరిశ్రమ వేగంగా విస్తరిస్తోంది. అప్పట్లో మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్‌తో సమావేశమై ఐటీ అభివృద్ధిపై చర్చించాను. పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ) పద్ధతిలో హైటెక్ సిటీని నిర్మించాలని ఎల్ అండ్ టీ సంస్థను కోరాను. ఆ స్ఫూర్తితోనే ఇప్పుడు అమరావతిని అభివృద్ధి చేస్తున్నాం" అని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ఐటీ హబ్‌గా ఎదుగుతుందని తాను ఆనాడే చెప్పానని అన్నారు. అమరావతిని కేవలం పరిపాలనా నగరంగానే కాకుండా, ప్రపంచ స్థాయి సాంకేతిక కేంద్రంగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. "రాజధాని ప్రాంతానికి ఇప్పటికే అనేక ఐటీ సంస్థలు తరలివస్తున్నాయి. ముఖ్యంగా క్వాంటమ్ టెక్నాలజీపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నాం. యువత, నూతన ఆవిష్కరణలతో ముందుకు వచ్చే స్టార్టప్ కంపెనీలను అమరావతికి రావాలని మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నాం" అని ఆయన వివరించారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి సాంకేతికతను ఒక ముఖ్యమైన సాధనంగా ఉపయోగించుకుంటామని చంద్రబాబు తెలిపారు.

# మోదీని నిలదీసే ధైర్యం వారికెక్కడిది

ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాల విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, వైసీపీ అధినేత జగన్ ఇద్దరూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి దాసోహమయ్యారని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై కేంద్రాన్ని ప్రశ్నించే సత్తా ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని ఆమె స్పష్టం చేశారు. పార్టీ బలోపేతం కోసం ఈ జూన్ నెలలోనే 26 జిల్లాల్లో సుమారు 2,500 కిలోమీటర్లు పర్యటించానని తెలిపారు. రాష్ట్ర విభజన హామీలను బీజేపీ ప్రభుత్వం తుంగలో తొక్కినా, రాష్ట్రానికి చెందిన ఏ ఒక్క నాయకుడు కూడా కేంద్రాన్ని నిలదీసే పరిస్థితిలో లేరని షర్మిల ఆరోపించారు. "కేంద్రంలో మోదీ అధికారంలో ఉండటానికి చంద్రబాబే కారణం. అయినా కూడా రాష్ట్ర ప్రయోజనాల కోసం ఆయన కేంద్రంపై కనీస ఒత్తిడి తీసుకురావడం లేదు. మరోవైపు, కేంద్రం మెడలు వంచుతామని చెప్పిన జగన్ చివరికి తన మెడనే మోదీ ముందు వంచారు" అని ఆమె ఎద్దేవా చేశారు. జగన్ ఇప్పటికీ మోదీని ఒక్క మాట అనకుండా, కేవలం చంద్రబాబును విమర్శిస్తూ దత్తపుత్రుడిలా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తును 41 మీటర్లకు కుదిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకున్నా, రాష్ట్రం నుంచి ఒక్క ఎంపీ కూడా దానిపై మాట్లాడకపోవడం దారుణమని షర్మిల మండిపడ్డారు. రాజధాని అభివృద్ధికి నిధులు ఇవ్వకుండా అప్పులు ఇవ్వడమేంటని ఆమె ప్రశ్నించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను ఆపుతామన్న హామీపై ఇప్పటివరకు ఎలాంటి స్పష్టత లేదని గుర్తుచేశారు. విభజన హామీలు ఏపీ అమలు కాకపోయినా, చంద్రబాబు, పవన్ కల్యాణ్ మోదీకి మద్దతు పలకడం విచారకరమన్నారు. తన తండ్రి వైఎస్ రాజశేఖర రెడ్డి మొదటి నుంచి బీజేపీని వ్యతిరేకించారని, కానీ జగన్ మాత్రం మోదీకి గులాంగిరీ చేశారని విమర్శించారు. రాబోయే నాలుగేళ్లలో ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకువస్తామని షర్మిల ధీమా వ్యక్తం చేశారు. "రాజకీయాలపై ఆసక్తి ఉండి, భవిష్యత్తులో ఎమ్మెల్యేలు కావాలనుకునే వారు, రాష్ట్రానికి సేవ చేయాలనుకునే వారు కాంగ్రెస్‌లోకి రావాలి. అందరం కలిసి పనిచేద్దాం" అని ఆమె పిలుపునిచ్చారు. పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసే నాయకులకు ఎప్పుడూ గుర్తింపు ఉంటుందన్నారు. ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, వైఎస్ఆర్ వంటి నేతల త్యాగాలతో నిండిన కాంగ్రెస్ పార్టీతోనే దేశ, రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ప్రజలు నమ్ముతున్నారని తెలిపారు. రాహుల్ గాంధీ ప్రధాని అయితేనే రాష్ట్ర విభజన హామీలు పూర్తిగా అమలవుతాయని పేర్కొంటూ, సోనియా, రాహుల్ గాంధీ నాయకత్వంలో పార్టీ తిరిగి బలపడుతుందన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

# లలిత్ మోదీకి సుప్రీంకోర్టులో

# గట్టి ఎదురుదెబ్బ

ఆయన వాదనలను బాంబే హైకోర్టు అంగీకరించలేదు. పిటిషన్‌లో పసలేదంటూ కొట్టివేయడమే కాకుండా, లలిత్ మోదీకి అదనంగా రూ.లక్ష జరిమానా కూడా విధించింది. హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ ఆర్. మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం.. బాంబే హైకోర్టు తీర్పును సమర్థించింది. బీసీసీఐ జరిమానా చెల్లించాలన్న అభ్యర్థనను తిరస్కరించింది. అయితే, చట్ట ప్రకారం ఈ కేసులో తనను తాను రక్షించుకునేందుకు లలిత్ మోదీకి పూర్తి హక్కు ఉందని ధర్మాసనం స్పష్టం చేసింది. ఐపీఎల్‌కు సారథ్యం వహించిన సమయంలో కోట్ల రూపాయల మేర ఆర్థిక అవకతవకలకు పాల్పడ్డారనే తీవ్ర ఆరోపణలతో లలిత్ మోదీ 2010లో దేశం విడిచి లండన్‌కు పారిపోయారు. అప్పటి నుంచి ఆయన అక్కడే తలదాచుకుంటుండగా, ఆయన్ను భారత్‌కు రప్పించేందుకు అధికారులు ప్రయత్నాలు కొనసాగిస్తున్న విషయం తెలిసిందే. తాజా తీర్పుతో ఆయనకు న్యాయపరంగా మరో ఎదురుదెబ్బ తగిలినట్లయింది.

# గత ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసి వెళ్లింది

గత వైసీపీ ప్రభుత్వం మున్సిపల్ శాఖకు చెందిన సుమారు రూ.3 వేల కోట్ల నిధులను పక్కదారి పట్టించిందని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసి, రూ.10 లక్షల కోట్ల అప్పులను ప్రజలపై మోపిందని ఆయన విమర్శించారు. సోమవారం నెల్లూరు నగరంలోని 45వ డివిజన్ పొగతోటలో కాలువ పూడికతీత పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ... సీఎం చంద్రబాబు అనుభవంతో రాష్ట్రంలో పరిస్థితులు మళ్లీ గాడిన పడుతున్నాయని అన్నారు. "గత ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసి వెళ్లింది. రూ.పది లక్షల కోట్ల అప్పు రాష్ట్రానికి మిగిల్చి వెళ్లింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం చంద్రబాబు అనుభవంతో పరిస్థితులు గాడిన పడుతున్నాయి. వైసీపీ ఆపేసిన అభివృద్ధి పనులన్నీ తిరిగి ప్రారంభిస్తున్నాం" అని ఆయన తెలిపారు. నెల్లూరు నగరంలో 6.7 కిలోమీటర్ల మేర ఉన్న కాలువల్లో పూడికతీత పనులు ప్రారంభించామని, రాబోయే 15 రోజుల్లో ఈ పనులను పూర్తి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. పారిశుద్ధ్య పనుల్లో ఎలాంటి రాజీ లేకుండా నాణ్యతా ప్రమాణాలు పాటించాలని మున్సిపల్ అధికారులను ఆయన ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచి, ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీటిని అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు. అలాగే పేద విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించేందుకు సిద్ధం చేసిన వీఆర్ హైస్కూల్‌లో సోమవారం నుంచే తరగతులు ప్రారంభిస్తున్నట్లు మంత్రి నారాయణ ప్రకటించారు. ఆగిపోయిన అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేసి, రాష్ట్రాన్ని తిరిగి ప్రగతి పథంలో నిలుపుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# మద్యం కేసు.. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి మూడు రోజుల పోలీస్ కస్టడీ

మద్యం కుంభకోణం కేసులో అరెస్టయిన మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి విజయవాడ ఏసీబీ కోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసులో మరింత లోతైన విచారణ కోసం ఆయన్ను మూడు రోజుల పాటు పోలీస్ కస్టడీకి అప్పగిస్తూ న్యాయస్థానం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. మరోవైపు ఇదే కేసులో నిందితుడిగా ఉన్న ఆయన కుమారుడు మోహిత్ రెడ్డి దాఖలు చేసుకున్న బెయిల్ పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది.

మద్యం కేసులో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డితో పాటు మరో నిందితుడు వెంకటేశ్ నాయుడుని మూడు రోజుల పాటు విచారించేందుకు పోలీసులకు ఏసీబీ కోర్టు అనుమతినిచ్చింది. జులై 1వ తేదీ నుంచి 3వ తేదీ వరకు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల మధ్య వీరిని పోలీసులు ప్రశ్నించనున్నారు. ఇటీవల సిట్ అధికారులు వీరిద్దరినీ అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం జులై 1 వరకు రిమాండ్ విధించిన సంగతి తెలిసిందే. ఆ గడువు ముగియనుండటంతో పోలీసులు కస్టడీ కోరుతూ పిటిషన్ దాఖలు చేయగా కోర్టు అంగీకరించింది. మరోవైపు ఈ కేసులో 39వ నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుమారుడు మోహిత్ రెడ్డి, తనకు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌ను ఏసీబీ కోర్టు తిరస్కరించింది. తండ్రికి పోలీస్ కస్టడీ ఖరారవడం, కుమారుడికి బెయిల్ నిరాకరణ కావడంతో ఈ కేసులో చెవిరెడ్డి కుటుంబానికి న్యాయస్థానంలో ఊరట లభించలేదు. సిట్ అధికారుల కస్టడీలో విచారణ పూర్తయితే ఈ కేసులో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు.

# అమెరికాలో రెమిటెన్స్ పన్నుపై ప్రవాస భారతీయులకు ఊరట

అమెరికాలో నివసిస్తున్న లక్షలాది మంది ప్రవాస భారతీయులకు ఊరట లభించింది. స్వదేశంలోని తమ కుటుంబాలకు పంపే నగదుపై (రెమిటెన్స్) విధించాలని ప్రతిపాదించిన పన్నును ప్రభుత్వం తగ్గించింది. తొలుత 5 శాతంగా ఉన్న ఈ పన్నును తాజాగా ఒక శాతానికే పరిమితం చేస్తూ ట్రంప్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు కీలకమైన బిల్లు అమెరికా సెనెట్‌లో ఆమోదం పొందింది.

బ్యాంకు లావాదేవీలకు మినహాయింపు

డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న 'వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్లు'లో ఈ రెమిటెన్స్ పన్నును చేర్చారు. తాజా ముసాయిదా ప్రకారం, ఈ పన్నును ఒక శాతానికి తగ్గించారు. అయితే, బ్యాంక్ ఖాతాలు, డెబిట్ లేదా క్రెడిట్ కార్డుల ద్వారా చేసే నగదు బదిలీలకు ఈ పన్ను నుంచి పూర్తి మినహాయింపు కల్పించడం గమనార్హం. కేవలం మనీ ఆర్డర్, క్యాషియర్ చెక్కుల వంటి మార్గాల్లో పంపే సొమ్ముకు మాత్రమే ఈ ఒక శాతం పన్ను వర్తిస్తుందని బిల్లులో స్పష్టం చేశారు.

తొలగిన ఆందోళన

వాస్తవానికి, ఈ ఏడాది మే నెలలో ఈ పన్నును తొలిసారిగా 5 శాతం చొప్పున విధించాలని ప్రతిపాదించారు. అమెరికా పౌరులు కాకుండా, హెచ్1బీ వీసాదారులు, గ్రీన్‌కార్డు హోల్డర్లు విదేశాలకు పంపే నిధులపై ఇది వర్తిస్తుందని పేర్కొనడంతో ప్రవాస భారతీయుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమైంది. ఈ నిర్ణయం అమలైతే, ఏటా వారిపై దాదాపు 1.6 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 13,600 కోట్లు) అదనపు భారం పడుతుందని అప్పట్లో అంచనాలు వెలువడ్డాయి. తాజా నిర్ణయంతో ఆ ఆందోళన తొలగిపోయింది.

# నేటి ఎమ్మెల్యే పర్యటన వివరాలు

కందుకూరు

కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారం పర్యటన వివరములు ఉదయం 9.30 గంటలకు పట్టణంలోని 25 వ వార్డు కేసరగుంట కాలనీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. ఉదయం 10:30 గంటలకు కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని ఆనందపురం గ్రామంలో మోపాడు చెరువు ఆయకట్టు పరిధిలోని పంట కాలువలు పూడిక తొలగించే భూమి పూజ కార్యక్రమం లో పాల్గొంటారు



# జాతీయ క్రీడల విజేతలకు ఏపీ ప్రభుత్వం భారీ నగదు ప్రోత్సాహకాలు

రాష్ట్ర కీర్తి ప్రతిష్టలను జాతీయ స్థాయిలో ఇనుమడింపజేసిన క్రీడాకారులను ప్రోత్సహించే దిశగా ఏపీలోని కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇటీవల ఉత్తరాఖండ్‌లో నిర్వహించిన 38వ జాతీయ క్రీడా పోటీల్లో సత్తా చాటి పతకాలు సాధించిన రాష్ట్ర క్రీడాకారులకు నగదు ప్రోత్సాహకాలను ప్రకటించింది. ఈ మేరకు మొత్తం రూ.91.75 లక్షల నిధులను విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జాతీయ క్రీడల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన 15 మంది ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులకు ఈ నగదు బహుమతి అందనుంది. రాష్ట్ర ప్రభుత్వం, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) సంయుక్తంగా ఈ నిధులను మంజూరు చేశాయి. క్రీడాకారులలో స్ఫూర్తిని నింపడంతో పాటు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించేందుకు వారిని ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. గత కొంతకాలంగా రాష్ట్ర ప్రభుత్వం క్రీడారంగ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న విషయం తెలిసిందే. జాతీయ, అంతర్జాతీయ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు నగదు ప్రోత్సాహకాలు అందించడం ద్వారా యువతను క్రీడల వైపు ఆకర్షించేందుకు కృషి చేస్తోంది. తాజాగా ప్రకటించిన ఈ నజరానాతో క్రీడాకారుల్లో నూతనోత్సాహం వెల్లివిరుస్తోంది.

# పదవీ విరమణ చేసిన ఏఈకి సన్మానం

గుడ్లూరు అ

కాకర్ల వెంకటేశ్వర్లు గృహ నిర్మాణ శాఖలో అసిస్టెంట్ ఇంజనీర్ గా 38 సంవత్సరములు నిర్విరామంగా సేవలు అందించి శాఖా పరంగా అభినందనలు పొందుతూ ప్రజలకు సేవలు అందించి మన్ననలు పొందుతూ ఈ సోమవారం పదవీ విరమణ చేయుచున్న సందర్భంగా ఎంపీడీవో వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కాకర్ల వెంకటేశ్వర్లుకి ఘన సన్మానం చేశారు. పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించారు. గృహ నిర్మాణశాఖ సిబ్బంది, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది. హృదయపూర్వక పదవీవిరమణ శుభాకాంక్షలు తెలిపారు. వీరి భావిజీవితం అయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో గడపాలని కోరుకున్నారు.

# డాక్టర్స్ డే వెనుక చరిత్ర ఇదే..

## డాక్టరేట్ అవార్డు గ్రహీత డాక్టర్ కొండి శెట్టి సురేష్ బాబు



**విజయవాడ, శుభోదయం న్యూస్:**
వైద్యో నారాయణ హరి.. అంటే వైద్యులు దేవుళ్ళతో సమానం. ఇది అక్షర సత్యం. అందరికీ ఆరోగ్యం ముఖ్యం. అనారోగ్యపాలైన వారిని ఆరోగ్యంగా మార్చడం వైద్యుల విధి. ఎంతటి భయంకరమైన వ్యాధుల్లో నుంచైనా బయటికి తీసి ప్రాణాలు కాపాడతారు. మరణానికి చేరువైన వారిని తిరిగి పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా చేస్తారు వైద్యులు. అలాంటి వైద్యులు నిజంగా ఆ దేవుడితోనే సమానం.. డాక్టర్స్ డే సందర్భంగా కొన్ని ముఖ్య విషయాలు తెలుసుకుందాం..

**సమాజంలో వైద్యులకి ప్రత్యేక గుర్తింపు**
అమ్మ మనకి జన్మనిస్తే.. ఏవైనా ఆరోగ్య సమస్యల నుంచి కాపాడి డాక్టర్స్ మనకి పునర్జన్మని ఇస్తారు. అలాంటి వైద్యులు మన జీవితాల్లో చాలా ముఖ్యం. ఏదైనా జ్వరం వస్తే డాక్టర్ దగ్గరికి పరుగెత్తుతాం, మరేదైనా ఆరోగ్య సమస్య అయినా ఆయన దగ్గరికే, యాక్సిడెంట్స్, ఏవైనా ప్రమాదాలు ఏ ఆరోగ్య సమస్యల నుంచైనా మనల్ని కాపాడతారు వైద్యులు. అందుకే వారికి సంఘంలో ఎక్కువ గౌరవం ఉంటుంది.
మహమ్మారి లాంటి విపత్కర పరిస్థితుల్లో వైద్యుల సేవలు మరువలేనివి. తమ ప్రాణాలను లెక్కచేయకుండా మరీ పేషెంట్స్ ప్రాణాలను కాపాడారు వైద్యులు. సాధారణంగా ఓ రోగం తగ్గాలంటే మందులు అవసరం.. కానీ దాని నుంచి పూర్తిగా కోలుకోవాలంటే వైద్యుల సహకారం అవసరం. వారిచ్చే ధైర్యంతోనే పేషెంట్స్ త్వరగా ఆరోగ్య సమస్యల నుంచి బయట పడతారు.

**పేషెంట్స్ సమస్యల్ని దూరం చేసే డాక్టర్స్**
మనం ఆరోగ్య సమస్యల గురించి బాధపడుతుంటాం. దీని గురించి ఎన్నో ఆలోచిస్తాం. ఇలాంటి సమయంలో వైద్యులు మనకి ధైర్యం చెప్పడమే కాకుండా ఆ సమస్యల నుంచి బయటపడేలా చేస్తారు. ఇందుకోసం మనం ముందుగా మన సమస్య ఏంటి.. అనేది పూర్తిగా డాక్టర్స్‌కి చెప్పాల్సి ఉంటుంది. మరో ముఖ్య విసయం ఏంటంటే డాక్టర్స్ దగ్గర ఎప్పుడు కూడా అబద్ధం చెప్పకూడదు. దీని వల్ల మన అనారోగ్యాన్ని మనమే తెచ్చుకున్నవారవుతాం.
ఆరోగ్యానికి సంబంధించిన ఎలాంటి విషయాలనైనా వైద్యులకి చెప్పాల్సి ఉంటుంది. దీని వల్ల వారు సరైన చికిత్స చేసి మనల్ని ఆ సమస్యల నుంచి బయటపడేస్తారు. చాలా మంది వైద్యులు ఎంతో చదివి కూడా మరెంతో జ్ఞానాన్ని సంపాదించి పేదవారికి వైద్యం చేసేవారు ఉన్నారు. ఉచితంగానే వైద్యం చేసి వారి ప్రాణాలను కాపాడతారు. ఇలాంటి వైద్యులంతా మానవ రూపంలోని దేవుళ్ళే. మహమ్మారి సమయంలో ఇలాంటి వైద్యులెందరో వేలాది ప్రాణాలను కాపాడారనే చెప్పొచ్చు.

**డాక్టర్స్ డే ఎందుకు జరుపుకుంటారంటే..**
డాక్టర్స్ డే ప్రతి సంవత్సరం జూలై 1న జరుపుకుంటారు. దీనిని మొదటగా 1991న జరుపుకున్నారు. అప్పట్నుంచి ప్రతి సంవత్సరం ఈ రోజుని జరుపుకుంటారు. మరి ఇలా ఎందుకు జరుపుకుంటారో ఇప్పుడు చూద్దాం. పశ్చిమబెంగాల్ రెండో ముఖ్యమంత్రి అయిన డాక్టర్ బిధన్ చంద్ర రాయ్‌కి గౌరవార్థం ఈ రోజుని జరుపుకుంటారు. ఆయన 1882 జూలై 1న జన్మించి 1962 జూలై 1 న మరణించారు. డాక్టర్ బిధన్ చంద్ర రాయ్ తన సర్వీసుల్లో ఎంతో మంది పేదవారికి ఉచితంగా వైద్యం చేసేవారు. ఆయన చేసిన సేవలకు గానూ ఆయన పుట్టిన రోజున ఈ రోజున జరపు కుంటారు. ఆయన చేసిన సేవలకు గాను భారత్ రత్న లభించింది డాక్టర్ డే శుభాకాంక్షలు తెలియజేసిన గౌరవ డాక్టరేట్ అవార్డు గ్రహీత డాక్టర్ కొండి శెట్టి సురేష్ బాబు అధ్యక్షులు జాతీయ ఆర్ఎంపి పిఎంపి సంఘాల సమైక్య అధ్యక్షులు గ్రామీణ వైద్యుల నేషనల్ పార్టీ.

# మానవతా సేవా సంస్థ సేవలు విస్తరించాలి

**-: మారెళ్ళ సుబ్బారావు**



**ఒంగోలు, శుభోదయం న్యూస్:**
మానవతా సేవాసంస్థ ఒంగోలు శాఖ సమావేశం చైర్మన్ తమటం రామిరెడ్డి అధ్యక్షతన ఒంగోలు అంజయ్య రోడ్డు సర్వజన ఆరామ క్షేత్రంనందు జరిగినది. ఈ సమావేశంలో పాల్గొన్న మానవతా సేవా సంస్థ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ గత సంవత్సర కాలముగా ఒంగోలు శాఖఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేశామని శాంతిరథం ద్వారా దాదాపు 400 మంది పార్థవ దేహాలను ఉచితంగా మహాప్రస్థావనకు చేర్చామని అలాగే ఫ్రీజర్ బాక్సులు దాదాపు 200 మందికి యిది ఉచితంగా ఉపయోగించడం జరిగిందని తెలిపారు మానవత సేవా సంస్థ సభ్యత్వం ఎక్కువమంది నీ చేర్పించాలని తద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. సమావేశంలో కోశాధికారి భోజిరెడ్డి మాట్లాడుతూ సంస్థ బడ్జెట్ జమా ఖర్చులు ఖర్చులు వివరించడం జరిగినది. అనంతరం నూతన కమిటీ ఏర్పాటు జూలై మొదటి వారంలో ఏర్పాటు చేయాలని చైర్మన్ తమటం రామిరెడ్డి ప్రపోజల్ పెట్టగా సభ్యులందరూ ఆమోదించారు. ఈ శాఖ సమావేశంలో మంగళగిరి నరసింహారావు పొతకమూరి శరభలింగాచారి. పి. శ్రీనివాసులు రెడ్డి. పి.రామ సుబ్బారెడ్డి డి.చంద్రశేఖర్ . చౌదరి ఎస్.కనకదుర్గ. జె.నాగలక్ష్మి తన్నీరు సురేష్ , తదితరులు పాల్గొన్నారు.

# సగిలేరు గురుకుల పాఠశాలను తరలిస్తే జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపడతాం

**విద్యార్థి యువజన సంఘాల డిమాండ్**

బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్- శివారెడ్డి (శుభోదయం న్యూస్): బద్వేల్ నియోజకవర్గం బి, కోడూరు మండలం సగిలేరు గురుకులం పాఠశాలను బ్రహ్మంగారిమఠంలో మహా గురుకుల పాఠశాలకు తరలించవద్దని సాగిలేరు యధావిధిగా అక్కడే పాఠశాలను కొనసాగించాలని ఎస్ ఎఫ్ ఐ, ఏఐఎస్ఎఫ్, ఏఐఎస్బి, పిడిఎస్యు, పి ఎస్ ఎఫ్. డివైఎఫ్ఐ, ఏ పి పి ఏ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షుడు రాహూల్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలరాజు, ఏఐఎస్బి రాష్ట్ర కార్యదర్శి జయవర్ధన్, పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకన్న, డివైఎఫ్ఐజిల్లా కార్యదర్శి శివకుమార్, పి ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాజు, ఏ పి పి ఏ భాస్కర్ ఏఐఎస్బి రాయలసీమ కన్వీనర్ రాజేంద్ర మాట్లాడుతూ. బద్వేల్ నియోజకవర్గం బి,కోడూరు మండలం సగిలేరు గురుకులం పాఠశాలను 1983 ఏర్పడి ఒక చరిత్ర కలిగి ఉంది ,సగిలేరు బాలుర గురుకుల పాఠశాల లో చదువే విద్యార్థులకు ఆహ్లాదకరమైన చక్కని వాతావరణంలో ఉన్నదని అక్కడ చదువుకున్న విద్యార్థులు ఉన్న స్థాయిలో ఉన్నారు, ప్రస్తుతం ఆ పాఠశాలను బ్రహ్మంగారిమఠంలోని తోట్లపల్లి సమీపంలో ఉన్న మహా గురుకులం పాఠశాల విలీనం ఆపాలి అని, యధావిధిగా అక్కడే పాఠశాలలో నిర్వహించాలని, బద్వేల్ నియోజకవర్గంలోని ఏకైక బాలుర గురుకుల పాఠశాల కాబట్టి అధికార,విపక్ష ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, చైర్మన్లు, ఇన్చార్జి లు ఆ పాఠశాలను కాపాడిన బాధ్యత ఉంది. కానీ ఇప్పటి వరకు కనీసం గురుకుల పాఠశాలను నిలిపేందుకు మాట్లాడే ధైర్యం చేయకపోవడం సిగ్గు పడాల్సిన విషయం అన్నారు. తోట్లపల్లి దగ్గర నిర్మాణం రూపొందుకున్న మహా గురుకులంలో జూలై 2 వ తేదీ నుండి తరగతులు ప్రారంభం కానున్నట్లు జిల్లా కలెక్టర్ గారు స్వయంగా ఆదేశాలు ఇవ్వడం సరైనది కాదన్నారు. దాదాపు 900 మంది విద్యార్థులకు విద్యా వసతులు కల్పించగల సామర్థ్యం ఉన్న ఈ బాలుర మహా గురుకులంలో ఇప్పటికే సగిలేరు, బ్రహ్మంగారిమఠం గురుకుల పాఠశాలలో పాత భవనాలలోని టి విద్యార్థులను తరలించవాలనుకోవడం ఆయా ప్రాంతాల ప్రజలను, విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయడం తప్ప మరొకటి కాదన్నారు. తోటపల్లి మహా గురుకులానికి డి సి ఓ అధికారులు కొత్త అడ్మిషన్ల కొరకు కౌన్సిలింగ్ నిర్వహించి నూతన విద్యార్థులను ఎంపిక చేసి తరగతులు ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టాలని, సగిలేరులో ఉన్నటువంటి ఎస్సీ గురుకుల పాఠశాలను అక్కడే కొనసాగించి అక్కడున్నటువంటి విద్యార్థులకు మౌలిక



సదుపాయాలు కల్పించి అక్కడే తరగతులు నిర్వహించాలని వారు కోరారు. దీనిపై కలెక్టర్ గారు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, లేనిపక్షంలో జిల్లాలో ఉన్నటువంటి విద్యార్థుల తల్లిదండ్రులను విద్యార్థులతో కలిసి విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన- పోరాటాలు చేపడతామని వారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు అజయ్, రాజశేఖర్, అభినయ,ఉదయ్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు నరసింహా, ఏఐఎస్బి నాయకులు బన్నీ లు పాల్గొన్నారు.

# పొగాకు వాడకం.. దుష్పరిణామాలపై వ్యాసరచన పోటీలు

రెంటచింతల, మండల రిపోర్టర్ -శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం పరంపరలో భాగంగా పొగాకు, నికోటిన్ ఉత్పత్తుల తయారీ పరిశ్రమలు గురించి, వాటి వాడకం.. దుష్పరిణామాలపై అవగాహన కలిగించే అంశంపై రెంటచింతల పీహెచ్ సీ పరిధిలోని పాల్వాయి జడ్పీ హైస్కూల్, రెంటచింతల సెయింట్ జోసెఫ్స్ హై స్కూల్ 7, 8, 9 తరగతి విద్యార్థులకు సోమవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు ప్రథమ బహుమతిని వైద్యాధికారి నర్రా కృష్ణారెడ్డి, ద్వితీయ, తృతీయ బహుమతులను ఎంపీడీవో సరోజినీ దేవి, వైద్యాధికారి ప్రదీప్ కుమార్ రెడ్డి అందజేయడంతో పాటు సర్టిఫికెట్లు బహుకరించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి కృష్ణారెడ్డి మాట్లాడుతూ పొగాకు వాడే అలవాటును ప్రారంభించవద్దని విద్యార్థులకు సూచించారు. సమాజానికి గరిష్ట నష్టం కలిగించే ఉత్పత్తి పొగాకు అని పేర్కొన్నారు. ఎంపీడీవో మాట్లాడుతూ విద్యార్థి పొగాకుకు దూరంగా ఉండి క్రమశిక్షణ కలిగి ఉండాలన్నారు.




వైద్యాధికారి ప్రదీప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తి కంపెనీలు యువతను ఆకర్షించేందుకు చేస్తున్న మార్కెటింగ్ వ్యూహాలకు లోనుగాకుండా పొగాకు రహిత ఆరోగ్యకర జీవనశైలిని అలవర్చుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్లు కత్తిరవి, దుర్గా ప్రసాద్ లతో పాటు రాంబాబు, కిరణ్, మంగయ్య తదితర పాఠశాలల ఉపాధ్యాయ బృందం పాల్గొంది.






# నెల రోజులు సరిపడు ఫుడ్ గ్రైన్స్ అందజేసిన డాక్టర్ విజయ్ బాబు.

**నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్):**
శ్రీకరి హాస్పిటల్ డాక్టర్ ఎస్.విజయ్ బాబు నంద్యాల పట్టణం పోలూరు రోడ్డులోని జీవనజ్యోతి ఇంక్లూజివ్ స్కూల్ అంధ విద్యార్థుల కు ఒక నెల రోజులు సరిపడు ఫుడ్ గ్రైన్స్ అందజేశారు. డాక్టర్ విజయ్ బాబు మాట్లాడుతూ వృత్తిరీత్యా మనము చాలా బిజీగా ఉంటాము కానీ ఇలాంటి పిల్లలకి మన చేతనైన సహాయ సహకారాలు అందిస్తే వారి జీవితంలో ప్రయోజకులు అవ్వడానికి మనం బాధ్యతగా సమాజ సేవ చేయాలని తెలిపారు. ఈ పాఠశాలకు సహాయ సహకారాలు అందించాలని దాతలను కోరారు.అనంతరం పాఠశాల యాజమాన్యం బి.షబానా, డి.సుగుణవతి మరియు విద్యార్థులు పాఠశాల సిబ్బంది డాక్టర్ విజయబాబు ను అభినందించారు.

# బాధితులను పరామర్శించి మరియు ఆర్థిక సహాయం అందజేసిన టిడిపి నాయకులు..

బద్వేల్, నియోజకవర్గం రిపోర్టర్ - శివారెడ్డి (శుభోదయం న్యూస్): అట్లూరు మండలం కుంభగిరి పంచాయతీ ఎస్ వెంకటాపురం గ్రామం జోన్నవరం కాలనీలో గొల్లపల్లి లక్ష్మీనరసమ్మ గొల్లపల్లి జయరామయ్య ఆటోలో ప్రయాణిస్తూ బయినపల్లి దగ్గర ఆటో పొర్లి లక్ష్మి నరసింహ కు కాలు విరిగినది గొల్లపల్లి జయరామయ్య తీవ్రంగా గాయపడ్డాడు. ఈ విషయం తెలుసుకున్న టిడిపి యువ నాయకుడు



పాలకొండు రాజశేఖర్ రెడ్డి స్పందించి ఆయన అనుచర వర్గం కడపకు ఆస్పత్రి దగ్గరికి వెళ్లి వాళ్లను పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేసినారు ఈ కార్యక్రమంలో జెసిపి సుబ్బారెడ్డి, కృష్ణారెడ్డి, పరశురాముడు, నారా ఎల్లయ్య, మల్లం కొండయ్య, మరియు కొంతమంది కార్యకర్తలు వెళ్లి పరామర్శించడం జరిగింది.

# అక్రమ అరెస్టులతో వైసిపి శ్రేణులను బెదిరించలేరు

బిట్రగుంట, (శుభోదయం న్యూస్):
ఈనెల మూడవ తేదీన నెల్లూరు జిల్లా జైలులో ఉన్న రాష్ట్ర మాజీ మంత్రి కాకానిగోవర్ధన్ రెడ్డిని పరామర్శించేందుకు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డివస్తున్నాడని, ఆయనకుమద్దతుగాకావలి నియోజకవర్గంవైసీపీఇన్చార్జ్ రామిరెడ్డిప్రతాప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలోకార్యకర్తలు, అభిమానులువేలాదిగా తరలిరావాలనిబోగోలుమండల వైసీపీకన్వీనర్ మద్దిబోయినవీర రఘుఆపార్టీశ్రేణులకు పిలుపునిచ్చాడు. బోగోలు మండలంలోనివైసీపీ కార్యాలయంలోతమపార్టీ నాయకులతోకలిసిసోమవారం ఆయనమీడియాసమావేశం నిర్వహించాడు. రాష్ట్రంలోరెడ్ బుక్ రాజ్యాంగంఅమలులోభాగంగా తమనేతలనుఅక్రమంగా అరెస్టులుచేయించినంతమాత్రాన తమపార్టీనాయకులు కార్యకర్తలనుబెదిరించలేరన్నారు. నెల్లూరుజిల్లాలోతమపార్టీకి వెన్నుదన్నుగాఉన్నాడనే అక్కస్సుతో జిల్లాపరిషత్ చైర్మన్ గా,శాసనసభ్యునిగా, మంత్రిగాపనిచేసినగోవర్ధనరెడ్డిపై అనేకఅక్రమకేసులుబనాయించి బెయిల్ కూడారాకుండాచేయడం దారుణమన్నారు. రాష్ట్రంలో జరుగుతున్నపరిణామాలు ప్రజలునిషితంగాగమనిస్తున్నారని రాబోవుకాలంలోతగినబుద్ధి చెబుతారన్నారు. పైకార్యక్రమంలో పెద్దఎత్తునవైసిపినాయకులు కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.



# సీబీసీసీ పేరిట చెలరేగిపోతున్న అక్రమార్కులు

**కోట్ల విలువైన భూములు అన్యాక్రాంతం-ఫోర్జరీ డాక్యుమెంట్లతో రిజిస్ట్రేషన్లు**

**సిబిసిఎన్సికి సంబంధం లేని వ్యక్తులే నని తేల్చిన కాకినాడ సబ్ రిజిస్ట్రార్**

**అక్రమ అమ్మకాలపై ఏపీ హైకోర్టును ఆశ్రయించిన సిబిసిఎన్ సి మెంబర్లు**

**అక్రమార్కుల భరతం పట్టితీరుతానన్నా మెంబర్ ఎం. అగస్టీన్**



అమరావతి, శుభోదయం న్యూస్ : సిబిసిఎన్ సి ఆస్తులను రక్షించుకొని తీరుతామని సంస్థ మెంబర్ ఎం. అగస్టీన్ స్పష్టం చేశారు. సంస్థకు సంబంధం లేని వ్యక్తులు సంస్థ ఆస్తులను ఫోర్జరీ డాక్యుమెంట్లతో ప్రజలను, ప్రభుత్వాలను మోసం చేసి ఆస్తులను రియల్ ఎస్టేట్ వాళ్ళకి అమ్మేస్తున్నారని దుయ్యబట్టారు. ఇప్పటి వరకూ సంస్థ ఆస్తులను అమ్మివేసిన వాళ్ళకి సంస్థకూ.. ఎటువంటి సంబంధం లేదని ఈ విషయాన్ని కాకినాడ సొసైటీ రిజిస్ట్రార్ ధృవీకరించారన్నారు. కెనడాలోని క్రైస్తవులచే స్థాపించబడిన సీబీసీసీ (కెనడియన్ బాప్టిస్ట్ చర్చి అఫ్ నార్త్ కన్వెన్షన్) సంస్థకు చెందిన ఆస్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ రక్షించుకుంటామని సిబిసిఎన్ సి సభ్యుడు ఎం. అగస్టీన్ హామీ ఇచ్చారు. సంస్థకు ఎటువంటి సంబంధంలేని వ్యక్తులు ఎలా తమ సంస్థ భూములను బయటి వారికి అమ్మేశారో వివరించారు.

దాసరి యాకోబు, ముత్తబత్తుల రత్న కుమార్, కాశీ బాబూరావు, వారి సహచరులు ఎటువంటి చట్టబద్ధమైన అధికారం లేకుండా సీబీసీసీ ప్రతినిధులుగా తమను తాము ప్రకటించుకుంటూ, వందల కోట్ల విలువైన సీబీసీసీ ఆస్తులను అక్రమంగా విక్రయించి ఇటు ప్రజలను, అటు ప్రభుత్వాలను మోసం చేశారన్నారు.

2002లో భీమునిపట్నంలోని 15,004 చదరపు గజాల భూమిని ?60.01 కోట్లకు అక్రమంగా విక్రయించారు.

2010లో కాకినాడలోని పాఠశాల ఆస్తికి సంబంధించిన 9,901 చదరపు గజాల డెవలప్‌మెంట్ ఒప్పందాన్ని ముత్తబత్తుల రత్న కుమార్, దాసరి యాకోబు, మరియు దాసరి విజయ్ శామ్యూల్ బాబు అక్రమంగా అమలు చేశారు. దీని విలువ సుమారు ?59.40 కోట్లు.

2015-2016 మధ్య, దాసరి విజయ్ శామ్యూల్ బాబు భీమునిపట్నంలోని 4,485 చదరపు గజాలు మరియు 4,627 చదరపు గజాలను అక్రమంగా ప్రైవేట్ ట్రస్ట్‌కు లీజుకు ఇచ్చారు. దీని మొత్తం విలువ ?36.44 కోట్లు.

2016లో కాశీ బాబూరావు విశాఖపట్నంలోని 1,561 చదరపు గజాల భూమికి నకిలీ %ఊూా%ని అమలు చేశారు, దీని విలువ ?19.51 కోట్లు.

2023లో కాశీ బాబూరావు మల్లంపేట, బొబ్బిలిలోని భూమిని ?4.67 కోట్లకు తక్కువ ధరకు విక్రయించారు , 1 ఎకరం భూమిని అక్రమంగా మార్పిడి చేశారు, దీని విలువ సుమారు ?5.00 కోట్లు.

ప్రభుత్వ భూమిపై క్రిమినల్ ఆక్రమణ: మే 28, 2024న విశాఖపట్నంలోని సిరిపురం జంక్షన్ వద్ద ఉన్న సామాజిక సంక్షేమ శాఖకు చెందిన 3,079.00 చదరపు మీటర్ల భూమిపై ముత్తబత్తుల రత్న కుమార్ మరియు అతని అనుచరులు అక్రమంగా ప్రవేశించి, ఆ భూమి సీబీసీసీ కి చెందినదని తప్పుగా పేర్కొంటూ పోస్టర్లు అంటించారు. ఈ భూమి ఎస్సీ విద్యార్థుల భవన నిర్మాణానికి కేటాయించబడింది.

దాసరి యాకోబు ద్వారా మోసపూరిత దావాలు , హైకోర్టు ఆదేశాలు: సీబీసీసీ లో 'ఎడ్యుకేషన్ కమిటీ' అనే పేరుతో ఎటువంటి కమిటీ లేదని, కేవలం బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ మాత్రమే ఉందని, అలాగే 'కన్వీనర్' అనే పోస్ట్ కూడా లేదని గౌరవనీయులైన హైకోర్టు స్పష్టం చేసింది. అయినప్పటికీ, దాసరి యాకోబు లేని "సీబీసీసీ విద్యా కమిటీ"కి చైర్మన్, కార్యదర్శి, మరియు కన్వీనర్‌గా తప్పుగా చెప్పుకుంటూ కోర్టులను తప్పుదారి పట్టించి, అనుకూలమైన ఉత్తర్వులు పొందారు. ఇటీవల, గౌరవనీయులైన హైకోర్టు %బూ% 29736/2024 ద్వారా దాసరి యాకోబును సస్పెండ్ చేసింది. అయినప్పటికీ, అతను ప్రభుత్వ శాఖల నుండి కొన్ని ఆదేశాలను పొంది, నిరుద్యోగ యువకుల నుండి భారీ మొత్తంలో డబ్బు వసూలు చేస్తూనే ఉన్నాడన్నారు. ఇది భారత శిక్షాస్మృతి సెక్షన్ 191 ప్రకారం అబద్ధపు ప్రమాణానికి, మరియు కోర్టు ధిక్కారం కిందికి వస్తుందన్నారు. అలాగే, "ఈ సంస్థ ఆస్తులపై ఎవరికీ వ్యక్తిగత హక్కు ఉండదని, అన్ని ఆస్తులూ ప్రజల సంక్షేమం కోసమే వాడాలని సీబీసీసీ ఆశయం. ఇప్పటికే కాకినాడ జిల్లా రిజిస్ట్రార్ కూడా ఈ ఆస్తులపై జరుగుతున్న అక్రమ రిజిస్ట్రేషన్లు చట్టబద్ధంగా లేవని తేల్చిచెప్పారు. గౌరవ హైకోర్టు దృష్టికి కూడా ఈ విషయాన్ని తీసుకెళ్లాం. చట్టాన్ని మేము గౌరవిస్తాం, కానీ ఆస్తులను మోసం చేసే వారిని వదిలిపెట్టేది లేదు," అని అగస్టీన్ స్పష్టం చేశారు."ప్రజలు అలాంటి మోసగాళ్లను నమ్మవద్దు. అవసరమైతే చార్మినర్‌ను కూడా అమ్మేస్తాం అని చెప్పే రకరకాల మాటలు చెప్పే మోసగాళ్లు మధ్య మనమున్నాం అనే విషయాన్ని మరవకూడదు," అని హెచ్చరించారు.

సీబీసీసీ సంస్థ విద్య, వైద్య రంగాల్లో ఎంతో విశేషమైన సేవలు అందించిన సంగతిని గుర్తుచేశారు. "ప్రజల సేవే మా ధ్యేయం. మున్ముందు కూడా సీబీసీసీ ఆశయాలను కొనసాగిస్తూ, సమాజంలో అభివృద్ధికి తోడ్పడతాం," అని ఆయన అన్నారు.

ప్రజలందరికీ ఒకే విజ్ఞప్తి %-% సీబీసీసీ ఆస్తుల గురించి ఎవరైనా తప్పుడు సమాచారం ఇస్తే, లేదా విక్రయించేందుకు ప్రయత్నిస్తే, వెంటనే స్థానిక అధికారులను సంప్రదించండి. ఈ ఆస్తులు మానవసేవ కోసం ఉండే పునీతమైన నిధులు. వాటిని రక్షించుకోవడం అందరి బాధ్యతగా భావించాలని కోరారు.

# బాలింత మృతిపై విచారణ

**డాక్టర్ కె.నాగరాజు జిల్లా**

**వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి....**

బద్వేల్, నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్ ): ఈరోజు అనగా 30/6/ 2025వ తేదీన బద్వేల్ మండలం అనంతరాజు పురం సచివాలయం పరిధిలోని గుండం రాజు పల్లె నందు వైద్యుల నిర్లక్ష్యమే బాలింత మృతి కారణము అనే శీర్షిక వార్తా 29/06/2025 తేదీన ప్రచురణమైనది. అందుకు స్పందిస్తూ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.నాగరాజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తొట్టిగారిపల్లి మరియు గుండంరాజుపల్లె ఎస్టి కాలనీ సందర్శించి వివరాలు సేకరించడమైనది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.నాగరాజు మాట్లాడుతూ ఇంట్లో కాన్పులు చాలా ప్రమాదకరము అన్ని శిక్షణ లేని దాయాలు ఎవరు ఇంట్లో కానుకలు చేయకూడదని. ప్రతి కానుపు హాస్పటల్ నందు జరగాలని, ఆసుపత్రులకు గర్భిణీ స్త్రీలను తీసుకొని పోవడానికి 108 ఉపయోగించాలని గర్భిణీ స్త్రీలకు మరియు చిన్న పిల్లలకు సరైన సమయంలో సరైన వైద్యం అందించాలని మాతృ మరణాలు శిశు మరణాలు లేకుండా చూడవలసిన బాధ్యత వైద్యాధికారులు మరియు సిబ్బంది పైన ఎంతైనా ఉన్నదని పేర్కొనడమైనది, అనంతరము ఎలక్ట్రాన్ మీడియా ప్రెస్ మీడియా ప్రజాసంఘాల సభ్యులు మరియు మృతురాలు యొక్క బంధువులను అడిగి వివరాలు సేకరించడమైనది. ఎవరైనా వైద్యాధికారి మరియు సిబ్బంది రిపీట్ గా తప్పులు జరుగుతుంటే వారి పైన కఠిన చర్యలు తీసుకొనబడునని మెడికల్ ఆఫీసర్స్ కు సిబ్బందికి ఆదేశాలు ఇవ్వడమైనది. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏ ఉమామహేశ్వరరావు విపడమాలజిస్టు



ఖాజాముద్దీన్ డాక్టర్ రాజేష్ కుమార్ డాక్టర్ వినయ్ కుమార్ డిప్యూటి.హెచ్ ఇ. ఓ బి వెంగయ్య సూపర్వైజర్స్ మరియు ఏఎన్ఎంస్ ఆశా కార్యకర్తలు అంగన్వాడి సిబ్బంది పాల్గొనడం అయినది.

# రోటరీ ఆధ్వర్యంలో ఆశ్రమ పాఠశాలకు 20 వేల రూపాయల ఫ్యాన్లు బహుకరణ

మాచర్ల రూరల్ రిపోర్టర్ - కొరటా హరిబాబు (శుభోదయం న్యూస్): రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల వారి ఆధ్వర్యంలో ఏడవ మైలు నందు గల బాలికల రెసిడెన్షియల్ ఆశ్రమ పాఠశాల యందు జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో రోటరీ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలకు అవసరమైన మౌలిక వసతుల ఏర్పాటులో భాగంగా, సుమారు 20వేల రూపాయల విలువైన 10 ఫ్యాన్లను రోటరీ అధ్యక్షురాలు కొండవీటి కృష్ణకుమారి, సెక్రటరీ నిమ్మగడ్డ సురేఖ, ట్రెజరర్ అన్నపురెడ్డి లక్ష్మి ఆధ్వర్యంలో, రోటరీ క్లబ్ సభ్యులు, లవ్ అండ్ లాఫ్ సాటిలైట్ క్లబ్ వారి సహకారంతో ప్రిన్సిపల్ దుర్గాభవాని అందించడం



జరిగింది. విద్యార్థులు పుస్తకంలోని జ్ఞానంతో పాటుగా, స్వతంత్ర ఆలోచనతో అధ్యయనం చేస్తూ, ఉన్నతమైన విద్యాభ్యాసాన్ని పొందాలని డిప్యూటీ గవర్నర్ కొండవీటి రామకోటయ్య అభిలాషించారు. పాఠశాలకు అవసరమైన మౌళిక వసతులు కల్పించడంలో రోటరీ క్లబ్ వారి పాత్రను ప్రిన్సిపల్ దుర్గా భవాని ప్రశంసించారు. పాఠశాల అవసరాల కొరకు మరింతగా సహకరించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్ పఠాన్ నాగూర్ వలి, జె. వి.కే.ఎస్. ప్రసాద్, కూరపాటి శ్రీనివాసరాజు, తుమ్మల సత్యప్రసాద్, ఆలేటి కోటేశ్వరరావు, నిమ్మగడ్డ రమేష్, రవికుమార్, క్లబ్ సభ్యులు, ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మా మంచి తాసిల్దార్ రమాదేవి



గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జూలై 1 (శుభోదయం న్యూస్): గుంతకల్లు తాసిల్దార్ రమాదేవి తన కార్యాలయానికి వచ్చే ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రత్యేకమైన పాత్ర పోషిస్తున్నారు తాసిల్దార్ కార్యాలయంలోకి పేదలు, మధ్యతరగతి ప్రజలు అనేది లేకుండా ఎవరైనా తమ సమస్యల కోసం ధైర్యంగా తాసిల్దార్ వద్దకు వెళుతున్నారు ఎంతో మంచిగా నిదానంగా వారి సమస్యలను ఓపిగ్గా వింటూ తాసిల్దార్ రమాదేవి వారి సమస్య పరిష్కారానికి ఎంతో కృషి చేస్తున్నారు ఇది గుంతకల్ పట్టణంలో ప్రజలు అంటున్న మాట గతంలో ఎంతో మంది తాసిల్దార్ చూసాం కానీ తాసిల్దార్ అనే అహంకారము గర్వము ఆమెలో ఇసుమంతైనా లేదని ప్రజలు అంటున్నారు ఆమె నుంచి కోపంగా మాట్లాడిన ఒక్క మాట కూడా ఇంతవరకు చూడలేదని ప్రజలు అంటుండటంలో అతిశక్తి లేదేమో చిన్న పెద్ద వృద్ధులు మహిళలు రైతులు తెల్ల కార్డు కోసం ఇతర సమస్యలు తో తాసిల్దార్ కార్యాలయంలో నేరుగా తాసిల్దార్ రమాదేవిని కలుస్తున్నారు ఆమె ఎదుట తమ సమస్యలను విన్నవిస్తున్నారు ఆమె చిరునవ్వుతో సమస్యలను పరిష్కరిస్తూ ప్రజా మన్ననలను అందుకుంటున్నారు మరోక తన కింద పని చేసే ఉద్యోగులతోనూ ఆమె ఎంతో అభిమానం గా వారి విధులను సక్రమంగా నిర్వహించే విధంగా సమావేశాలలో ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా వారికి విధి విధానాలను చేస్తున్నారు కాగా అవినీతికి అల్లంత దూరంలో ఆమె ఉన్నారు అందుకే మా మంచి తాసిల్దార్ రమాదేవి అంటున్నారు ప్రజలు

# తాగునీటికి కటకట మున్సిపల్ అధికారులు ఇటు చూడండి



గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జూలై 1 (శుభోదయం న్యూస్): బాబోయ్ ప్రజలకు తాగునీటి కటకట పట్టణములో ఉంది మున్సిపల్ ఇంజనీర్ వర్కర్ల సమ్మె దెబ్బ పట్టణములో స్పష్టంగా మంచినీటి కటకట కనిపిస్తున్నది తాజాగా సోమవారం బి టి పక్కిరప్ప కాలనీలో 2 వార్డులో మంచి నీరు రాక మహిళలు ఖాళీ బిందెలతో తమ నిరసన తెలిపారు మూడు నాలుగు రోజుల్లో గా మంచినీటిని వదలక ప్రజలను తీవ్ర ఇబ్బందులు గురిచేస్తున్నారు మున్సిపల్ అధికారులు దీనికి తోడు పురుగులు పడ్డ మంచినీటి రావడం ఏమిటని మహిళలు ప్రశ్నిస్తున్నారు సిపిఐ నాయకులు వీరభద్ర స్వామి గోపీనాథ్ గడ్డం వెంకటేష్ మధు అనిల్ వీరికి మద్దతు పలికారు.

# సుపరిపాలనకు తొలి ఏడాది కరపత్రాలను ఆవిష్కరించిన ఎరిక్షన్ బాబు

ఎర్రగొండపాలెం, మండల రిపోర్టర్ - నారాయణ (శుభోదయం న్యూస్): ఏడాది పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని ఇంటింటికి తెలియజేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన ఎరిక్షన్ బాబు యర్రగొండపాలెం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సుపరిపాలనకు తొలి ఏడాది కరపత్రాలను యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం తొలి ఏడాదిలో చేసిన అభివృద్ధి, సంక్షేమం గురించి వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగానే కాకుండా ఒక్క యర్రగొండపాలెం నియోజకవర్గంలో 125 కోట్లకు పైగా నిధులతో అభివృద్ధి పనులను చేపట్టామని త్వరలోనే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చెప్పడతామని ఎరిక్షన్ బాబు తెలిపారు. తొలి ఏడాదిలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, ప్రజలకు అందిన సంక్షేమన్ని ఇంటింటికి చేరవేయాలని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలు ప్రజలకు సకాలంలో అందాలంటే
# కూటమి ప్రభుత్వానికే సాధ్యం

## -విద్యతోనే సమాజంలో అభివృద్ధి సాధ్యం : యాగంటి మల్లికార్జున రావు

మాచర్ల, నియోజకవర్గ ఇన్చార్జ్ - వేల్పుల చిన్న గురవయ్య (శుభోదయం న్యూస్):
సోమవారం మాచర్ల పట్టణం నెహ్రూ నగర్



ఎలిమెంటరీ స్కూల్ హెచ్ఎం గాదే కిరీట్ రెడ్డి రిటైర్డ్ ఫంక్షన్ కు హాజరై కిరిట్ రెడ్డిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసి విద్యార్థి విద్యార్థులు కూటమి ప్రభుత్వం తరపున అందిస్తున్న స్కూల్ బ్యాగ్స్ మరియు పుస్తకాలను పంపిణీ చేసిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న నారా లోకేష్ వైసీపీ ప్రభుత్వంలో నిర్వీరమైన విద్యారంగాన్ని అభివృద్ధి బాటలో పట్టిస్తూ స్కూల్స్ మరియు కాలేజీలకు మౌలిక వసతులు కల్పించి విద్యా రంగా అభివృద్ధికి నూతన నాంది పలికారు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు యువగళం రథసారధి నారా లోకేష్ బాబు అని కొనియాడారు. ప్రభుత్వ స్కూళ్లలో చదివే విద్యార్థి విద్యార్థులకు స్కూల్స్ ఓపెనింగ్ రోజే పాఠ్యపుస్తకాలు మరియు బ్యాగ్స్ అందించిన ఘనత నారా లోకేష్ బాబుకి చెందిందని వెల్లడించారు.
విద్య ద్వారానే పేదరిక నిర్మూలన సాధ్యం ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అందరూ చదవాలి అనేది మన కూటమి ప్రభుత్వ లక్ష్యం అని వెల్లడించారు.
తల్లికి వందనం పథకం కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదిలోనే తల్లికి వందనం పథకానికి శ్రీకారం చుట్టాం... చంద్రబాబు సూపర్ సిక్స్ లో ప్రధానమైన హామీ తల్లికి వందనం. ఈ తల్లికి వందనం ద్వారా 8,745 కోట్ల రూపాయలను 67,27,000 విద్యార్థుల తల్లుల అకౌంట్లలో జమచేయడం జరిగింది...అర్హులు ఎంతమంది ఉన్నా సాయం అందించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉంది అని వెల్లడించారు.
ప్రభుత్వ స్కూల్ మరియు జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థి విద్యార్థులకు డొక్కా సీతమ్మ గారి మధ్యాహ్న భోజనం పథకం ద్వారా సన్న బియ్యంతో రుచికరమైన భోజనం అందిస్తున్న ఘనత దేశం మొత్తం మీద ఒక్క నారా లోకేష్ బాబు మాత్రమే అని వెల్లడించారు. నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మరియు మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ జూలకంటి బ్రహ్మానందరెడ్డి సహకారంతో మాచర్ల మండలం తాళ్లపల్లి గ్రామం దగ్గర కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన సెంట్రల్ స్కూల్ ఏర్పాటు కాబోతుంది అని వెల్లడించారు.జూలై 5న పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ పెట్టబోతున్నాం. ఆ సమావేశంలో తల్లిని ఎలా గౌరవించాలి, ఎలా ఆశీర్వాదం తీసుకోవాలో నేర్పించేలా చర్యలు తీసుకుంటాం. సమాజంలో మార్పు తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నాం. సమాజంలో మహిళ గౌరవాన్ని నిలబెట్టడమే లక్ష్యంగా మన కూటమి ప్రభుత్వం ముందుకెళ్తుందని యాగంటి మల్లికార్జునరావు వెల్లడించారు. దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వని విధంగా 64 లక్షల మందికి పింఛన్లు ఇస్తున్నాం. ఏడాదిలో రూ.34 వేల కోట్లు అందించాం. మత్స్యకార భరోసా కింద రూ.250 కోట్లు ఇచ్చాం.దీపం-2 పథకం కింద ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం..16,347 ఉపాధ్యాయ పోస్టులకు నోటిఫికేషన్ కూడా ఇచ్చాం.



ఎక్కడా పొరపాట్లు దొర్లకుండా పరీక్షలు నిర్వహిస్తున్నాం.
204 అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేసి రూ.5లకే పేదవాడి ఆకలి తీరుస్తున్నాం. వచ్చే నెల కేంద్రం పీఎం కిసాన్ ఇస్తుంది. అదే రోజున రాష్ట్రం తరపున అన్నదాత సుఖీభవ పథకం డబ్బులు కూడా రైతులకు ఇస్తాం. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తున్నాం. అర్చకులకు రూ.15 వేలు, నాయీ బ్రాహ్మణులకు రూ.15 వేలు, పాస్టర్లకు రూ.5వేలు, ఇమామ్ మౌజన్లకు రూ.5 వేలు, రూ.10 వేల చొప్పున గౌరవ వేతనం అందిస్తుంది మన కూటమి ప్రభుత్వమని యాగంటి మల్లికార్జున రావు వెల్లడించారు.
ఈ కార్యక్రమంలో కెసిపి సిమెంట్ చీఫ్ జనరల్ మేనేజర్ రమణ, ఎలక్ట్రికల్ డీజీఎం రామకోటేశ్వరరావు, నూటన్స్ కాలేజీ కరస్పాండెంట్ జొన్న శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కూనిశెట్టి వెంకటేశ్వర్లు , బిజెపి నాయకులు నాసరయ్య, తిక్క కొండలు, దుర్భాగుల ప్రసాద్ రావు,గోలి వెంకటేశ్వర్లు మరియు స్కూల్ టీచర్స్ మరియు విద్యా కమిటీ చైర్మన్ పాల్గొన్నారు.

# ఆశా కార్యకర్త పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

తనకల్లు, మండల రిపోర్టర్ రవీంద్ర (శుభోదయం న్యూస్): తనకల్లు మండలం కొక్కంటి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధి యందలి,బొంతలపల్లి, చీకటి మానిపల్లి, టి.సదుం, మరియు కోర్తికోట, గ్రామాలకు సంబంధించిన ఖాళీగా వున్న ఆశా కార్యకర్త పోస్టుకు అర్హత కలిగిన మహిళా అభ్యర్థులనుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వైద్యాధికారి లోకేశ్వర్ రెడ్డి, మరియు డాక్టర్ ధర్మరాజు తెలియ జేశారు.
దరఖాస్తు ఫారములు 30-6-2025 తేదీనుండి 04-07-2025 వ తేదీ సాయంత్రము అయిదు గంటల లోపున కొక్కంటి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం కార్యాలయమునకు చేర్చవలెను.

**అర్హత వివరములు**

దరఖాస్తుదారులు పదవ తరగతిలో ఉత్తీర్ణులై వివాహితులై ఉండాలి
దరఖాస్తుదారులుతప్పని సరిగా స్థానికంగా నివాసమై ఉండవలను , 25 సంవత్సరాలనుండి 45 సంవత్సరాల మధ్య వయసుగలిగి ఉండాలి వితంతువులు, విడాకులు పొందిన, భర్త నుండి విడిపోయిన లేదా నిరాశ్రయరాలైన మహిళలకు ప్రాధాన్యత ఇవ్వబడును తెలుగు బాగా చదవటం వ్రాయటం తప్పనిసరిగా వచ్చివుండాలి ఆరోగ్యం, సంక్షేమం, పారిశుధ్యం, గర్భిణీస్త్రీల ఆరోగ్యం లాంటి సమస్యలపై పై అవగాహన కలిగి ఉండాలి చక్కగా ఇతరులకు వివరించే తత్త్వం, నాయకత్వ లక్షణాలు సమస్యల పరిష్కారానికి తగిన చొరవ, సానుకూల దృక్పతం కలిగివుండాలి ధరఖాస్తు తోపాటు అందచేయవలసిన ధ్రువపత్రాలు
నివాస ధ్రువీకరణ పత్రము (తహసీల్దారుచే జారీచేయబడినది) రేషన్ కార్డు / బీపీఎల్ కార్డు /ఓటర్ కార్డు /ఆధార్ కార్డు/ బ్యాంకు పాస్ పుస్తకం.
పదవతరగతి సర్టిఫికెట్ కాపీ
వైవాహిక స్థితి, వితంతువు/ విడాకులు పొందిన / భర్తనుండి విడిపోయిన / నిరాశ్రాయురాలైతే వ్యవహీకస్థితికి సంభందించి స్వంత డిక్లరేషన్ తదితర వివరములు సమర్పించవలెను
మిగతా వివరాములకు పట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రములలో సంప్రదించి వివరాలు తెలుసుకోగలరు

# రాజ్యాంగంపై బిజెపి, అర్.ఎస్.ఎస్. దాడి

**సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య**

జీలుగుమిల్లి, (శుభోదయం న్యూస్) : కేంద్రంలో బిజెపి, దాని మాతృ సంస్థ ఆర్ఎస్ఎస్ రాజ్యాంగం పై దాడి చేస్తున్నాయని సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య విమర్శించారు. సిపిఐ జీలుగుమిల్లి మండల సమితి 11వ మహాసభ స్వర్ణవారిగూడెంలో కొప్పుల నాగరాజు, కుంట ముక్కల సతీష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కృష్ణ చైతన్య మాట్లాడుతూ ప్రధాని మోడీ గత సంవత్సర కాలంలో ముస్లింలు, దళితులు, ఆదివాసీలు, క్రైస్తవులను లక్ష్యంగా చేసుకొని ఓ పద్ధతి ప్రకారం ప్రతీకార దాడులు చేస్తున్నారని విమర్శించారు. దేశాన్ని మత, కులాధిపత్యం, కార్పొరేట్ రాజ్యం వైపు నెట్టే అతి ప్రమాదకరమైన కుట్రలో భాగమే ఈ దాడులు అని ఆరోపించారు. బిజెపి చర్యలను గొంతెత్తి నిలదీసిన వారిని అర్బన్ నక్సలైట్లు పేరిట నిర్బంధానికి గురిచేస్తున్నారని విమర్శించారు. రాజ్యాంగ విరుద్ధంగా పోలీసు, మిలటరీ, వ్యవస్థలను ఉపయోగించి తన దేశ పౌరులపై ఆపరేషన్ కగార్, పేరుతో ఎన్కౌంటర్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విద్యుత్ స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలపై భారాలు వేస్తుందని మండిపడ్డారు. స్మార్ట్ మీటర్లను ధ్వంసం చేయాలని నాడు యువగళం పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన పిలుపు ఏమైందని ప్రశ్నించారు. షిరిడి సాయి, ఇండోసోల్ కంపెనీలపై ప్రతిపక్షంలో ఉండగా టిడిపి నేతలు తీవ్రంగా ధ్వజమెత్తిన విషయాన్ని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు లొంగకుండా ప్రజల క్షేమం కోరుకుంటే వెంటనే స్మార్ట్ మీటర్లను ఉప సంహరించుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై రాష్ట్ర ప్రజలకు వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. జీలుగుమిల్లి మండలంలో సిపిఐ,ప్రజాసంఘాల నిర్మాణం చేసుకోవాలని, రాబోయే రోజుల్లో పార్టీని బలోపేతం చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం వారి హక్కులను కాపాడడం కోసం సిపిఐ 100 సంవత్సరాల కాలంలో చేసిన పోరాటాలను ఉద్యమాలను గుర్తు చేశారు. జూలై 5,6,7 తేదీల్లో చింతలపూడిలో జరిగే జిల్లా 2వ మహాసభలను జయప్రదం చేయాలని ఈ మండలం నుండి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనే లో చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా





కార్యవర్గ సభ్యులు సన్నేపల్లి సాయిబాబు, కారం దారయ్య, బాడిశ రాము, జంగారెడ్డిగూడెం, కుక్కునూరు, కొయ్యలగూడెం, బుట్టాయిగూడెం మండల కార్యదర్శులు జెవి రమణరాజు, కోన్నే లక్ష్మయ్య, తాడిగడప ఆంజనేయరాజు, చోడెం దుర్గ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు వరక శ్యామల, రామవరం సర్పంచ్ పిట్టా ప్రసాద్, జిల్లా కౌన్సిల్ సభ్యులు పిట్టా వీరయ్య, కూరాకుల బాబురావు, నాయకులు కారం బుజ్జి, శ్రీనివాసరావు, కారం కూమారి, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్ష ఎన్నికల్లో పాల్గొనేందుకు బయలుదేరిన లేపాక్షి నాయకులు

లేపాక్షి, మండల రిపోర్టర్ - అమరేష్ (శుభోదయం న్యూస్): లేపాక్షి బిజెపి మండల అధ్యక్షులు నరసింహమూర్తి ఆధ్వర్యంలో రేపు విజయవాడలో నిర్వహించనున్న రాష్ట్ర అధ్యక్ష ఎన్నికల్లో పాల్గొనేందుకు బిజెపి నాయకులు తరలి వెళ్లారు. హిందూపురం రూరల్ మండలం అధ్యక్షులు చక్రపాణి రెడ్డి, చిలమత్తూరు మండల అధ్యక్షులు హరి ప్రసాద్ రెడ్డి, సీనియర్ నాయకులు ఆదిమూర్తి, నాగేష్ తదితరులు విజయవాడ బయలుదేరారు. మంగళవారం ఉదయం 10 గంటలకు రాష్ట్ర బీజేపీ అధ్యక్ష ఎన్నికల్లో వారు పాల్గొంటారు.



## ఏబీ నెగిటీవ్ రక్తాన్ని అందించిన రైతు రంజిత్ కుమార్




గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జూలై 1 (శుభోదయం న్యూస్): ఏ బి నెగిటివ్ అరుదైన ఈ రక్తాన్ని కొంగనపల్లికి చెందిన రైతు రంజిత్ కుమార్ లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్కు అందించారు లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకుడు రంజాన్ కథనం మేరకు పల్స్ ఆసుపత్రిలో శ్రీనివాసులు అనే వ్యక్తికి అరుదైన ఏబీ నెగిటివ్ రక్తం అవసరం కాగా వారు రంజాన్ ను సంప్రదించారు దీంతో ఆయన కొంగనపల్లికి చెందిన రైతు రంజిత్ కుమార్ కు సమాచారం అందించి గోపి బ్లడ్ బ్యాంకుకు రంజిత్ కుమార్ వచ్చి రక్తాన్ని అందించారు ఈ సందర్భంగా ఆ రైతు రంజిత్ కుమార్ కు రంజాన్ కృతజ్ఞతలు తెలిపారు.

## సైబర్ నేరాల బారిన పడకుండా కాపాడుకోండి -: కసాపురం ఎస్ఐ వెంకటస్వామి

గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జూలై 1 (శుభోదయం న్యూస్) :
ఈ మధ్యకాలంలో సైబర్ నేరాల బారిన పడి ప్రజలు ఎంతో నష్టపోతున్నారని వాటిని బారిన పడకుండా ప్రజలు కాపాడుకోవాలని కసాపురం ఎస్సై వెంకటస్వామి పిలుపునిచ్చారు సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సైబర్ మోసాల్లో ముఖ్యంగా ఓటీపీ వచ్చిందని ఆ ఓటీపీ చెప్పాలని చెప్పడం దాంతో మన ఖాతాలో ఉండే నగదు మొత్తం పోతుంది బ్యాంకు నుంచి ఫోన్ చేస్తున్నామని చెప్పి సైబర్ నేరగాళ్లు ప్రజల్ని మోసం చేస్తున్నారు ఎట్టి పరిస్థితుల్లో ఓటిపి చెప్పకూడదన్నారు దీంతోపాటు లోన్ల యాప్ లు కూడా వస్తున్నాయని వీటిని డౌన్లోడ్ చేసుకుంటే నగదు మొత్తం పోయే అవకాశం ఉందన్నారు ప్రజలు సైబర్ నేరాలు పట్ల పూర్తి అవగాహన అవసరమన్నారు.




## ఆంధ్రప్రదేశ్ నూతన బిజెపి అధ్యక్షుడు మాధవ్‌కు శుభాకాంక్షలు తెలిపిన. బిజెపి సీనియర్ నేత గుర్రం సూర్యనారాయణ

గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జూలై 1 (శుభోదయం న్యూస్): ఆంధ్రప్రదేశ్ బిజెపి నూతన అధ్యక్షుడిగా ఎంపికైన మాధవ్ ను గుంతకల్ కు చెందిన సీనియర్ బిజెపి నేత గుర్రం సూర్యనారాయణ సోమవారం విజయవాడలో కలిసి తన శుభాకాంక్షలు తెలిపారు.




## ప్రధానోపాధ్యాయులు భూమిని మంతన్న పదవి విరమణ సన్మాన కార్యక్రమం

దోర్నాల మండల రిపోర్టర్ - ఆవులయ్య (శుభోదయం న్యూస్):
ప్రకాశం జిల్లా దోర్నాల పట్టణంలోని బొగ్గరపు సత్యమమ్మ కళ్యాణ మండపంలో ప్రభుత్వ గిరిజన యు.పి ఆశ్రమ పాఠశాల - చిలకచర్ల (నందిగూడెం ) ప్రధానోపాధ్యాయులు భూమని మంతన్న పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో పాల్గొని భూమని మంతన్న దంపతులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన యర్రగొండపాలెం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, నాయకులు. ఈ కార్యక్రమంలో దోర్నాల మండలం తెలుగుదేశం పార్టీ కన్వీనర్ ఏరువా మల్లికార్జున రెడ్డి తెలుగుదేశం పార్టీ టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్టు సుధాకర్ రెడ్డి షేక్ మాబు దొడ్డ శేషాద్రి కొప్పుల సుబ్బారెడ్డి మరియు దోర్నాల మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అందరు పాల్గొన్నారు.



## డెంగ్యూ నివారణకు పటిష్ట చర్యలు తీసుకోండి:

### - జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి.




నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్ ):
సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో డెంగ్యూ మాసోత్సవాలకు సంబంధించిన ప్రచార కరపత్రాలను జెసి, వైద్యాధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జూలై నెలలో జాతీయ డెంగ్యూ మాస ఉత్సవాలను నిర్వహించాలని ఆదేశించిందన్నారు. ఇందుకు ప్రభుత్వం మూడు పద్ధతులను పాటించాలని సూచించిందని చెప్పారు.. డెంగ్యూను ఓడించడం, నీటిని పరిశీలించడం, శుభ్రం చేయడం, మూతల పెట్టడం తప్పనిసరిగా పాటించాలన్నారు. అలాగే మలేరియా నివారణకు కూడా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులకు సూచించారు. ప్రజలు ఆరోగ్యంగా ఆనందంగా జీవించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 2047 విజన్ ప్రణాళికలతో ముందుకు వెళ్తోందని... డెంగ్యూ, మలేరియాలను నివారించి ప్రజల ఆరోగ్య సంరక్షణకు తగిన విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జెసి సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిఎంహెచ్ఓ వెంకటరమణ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వీధి కుక్కల బారిన పడకుండా పోస్టర్ల ద్వారా అవగాహన కార్యక్రమం

### - రామగుండం నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి ఆధ్వర్యంలో





రామగుండం మండలం, రిపోర్టర్– తిరుపతి, శుభోదయం న్యూస్): కుక్కకాటు బారిన పడకుండా జాగ్రత్త పడాలని రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి సూచించారు. రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా సోమవారం తిలక్ నగర్ ప్రాంతంలో ఇంటింటా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వీధి కుక్కలు , పిచ్చి కుక్కల బారిన పడకుండా తీసుకోవల్సిన జాగ్రత్తలను పోస్టర్ల ద్వారా ప్రదర్శిస్తూ కర పత్రాలు పంచిపెట్టారు. అనంతరం ఇందిరా నగర్, అడ్డ గుంట పల్లి ప్రాంతాల్లో ఉన్న వ్యాపార సంస్థలకు డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ లపై అవగాహన కల్పించి లైసెన్స్ జారీ చేశారు. తరువాత మార్కండేయ కాలనీ రెయిన్ బో పాటశాల ప్రక్కన ప్రవహిస్తున్న నాలాలో పూడిక తొలగింపు పనులను డిప్యూటీ కమిషనర్ పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో నగర పాలక సంస్థ సానిటరీ ఇన్స్పెక్టర్ నాగ భూషణం, కుమార స్వామి హెల్త్ అసిస్టెంట్ సంపత్, మెప్మా సి ఓ ప్రియ దర్శిని, శమంతక మణి, వార్డు అధికారులు, ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్, ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

### ఇచ్చిన హామీలు నేరవెర్చటంలో

# కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

### బిఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్




రామగుండం మండలం, రిపోర్టర్ –తిరుపతి (శుభోదయం న్యూస్): అంతర్గాం, జూన్ 30

పదేళ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం వందేళ్ల ప్రగతి సాధించిందని, అబద్దాల హామిలతో అధికారంలోకి వచ్చిన రెవంత్ సర్కార్ ప్రజలను అగం చేస్తుందని, తెలంగాణకు తొలి సీఎం కేసీఆర్ పాలనే శ్రీరామ రక్ష అని బీఆ రఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ స్పష్టం చేశారు. పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంలోని పెద్దంపెట గ్రామంలో సోమవారం తెలంగాణకు కేసీఆర్ పాలన శ్రీరామ రక్ష కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలకు ఆయన దిశానిర్దేశం చేశారు. అనంతరం కోరుకంటి మాట్లాడుతూ. అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేయడం పక్కన పెట్టి రాష్ట్రాన్ని మళ్లీ ఆగం పట్టిస్తుందని విమర్శించారు. ఇప్పటి దాకా ఆరు గ్యారంటీలను అమలు చేయలేక రోజుకో నాటకం ఆడుతున్నదని విమర్శించారు. పదేళ్లలో అద్భుత రాష్ట్రంగా మార్చిన ఘనత కేసీఆర్దే ప్రతి ఇంటికి సంక్షేమం ప్రతి ముఖంలో అనందం నింపింది కేసీఆర్ ప్రభుత్వం అన్నారు. వృద్ధ, వికాలంగులు, వితంతువులకు అండగా కేసీఆర్ అండగా నిలిచారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని రైతుభరోసాతో ప్రజలను మాయ చేస్తున్నదన్నారు. వచ్చే స్థానిక సమరంలో ప్రజలు కాంగ్రెస్కు తగిన బుద్ధి చెప్పేం దుకు వేచి చూస్తున్నారని, రాబోయేది మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల సమరంలో ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు గులాబీ సైనికులు సిద్ధంకావాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ వస్తే ఆరు గ్యారెంటీల పై నిలదియలన్నారు. అంతర్గాం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోల సంతోష్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో మాజీ జడ్పిటీసీ ఆముల నారాయణ, మాజీ ఎంపిటిసి కొలిపాక శరణ్య మధుకర్ రెడ్డి మాజీ సర్పంచులు బండారి ప్రవీన్ ధర్మాజీ కృష్ణ, మెరుగు పోచం, కొల్లూరి సతీష్, ధరణి రాజేష్,నాయకులు ఆర్యనపల్లి శ్రీనివాస్, సందెల మల్లయ్య, బొడ్డుపల్లి శ్రీనివాస్, నారాయణదాసు మారుతి పుట్ట శ్రీనివాస్ యాదవ్, కరివేద రాజిరెడ్డి, కరివేద శ్రీనివాస్ రెడ్డి, బండి శ్రీనివాస్ గౌడ్, ఆములసరన్, మెరుగు రమేష్ గౌడ్, బండి మహేష్ గౌడ్, కోల మధుకర్, కోల స్వామి, మాటేటి రవి, సందనవేణి సాయి, నోముల విజేందర్ రెడ్డి, బండి వీరయ్య గౌడ్, తమ్మినవేని గంగయ్య, మెరుగు శ్రీనివాస్ గౌడ్, తమ్మనవేని కనకయ్య, బండి ఐలయ్య గౌడ్, తమనవేణి పోచం, బోనాల లింగయ్య, ఆడెపు శంకర్, గుండా పోచం, రాజలింగు, పల్లె రాజయ్య, అరిగిల్ల సతీష్ పాల్గొన్నారు.

# ప్రజలనుండి సమస్యలను స్వయంగా పరిశీలించి వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు

### -రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్



గోదావరిఖని టౌన్, రిపోర్టర్– సురేష్,(శుభోదయం న్యూస్): ప్రజాపాలనలో భాగంగా, గోదావరిఖనిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈరోజు అనగా 30 జూన్ 2026 న, రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ప్రజల నుండి నేరుగా వినిపిస్తున్న సమస్యలను స్వయంగా పరిశీలించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు, పౌర సంఘాలు, యువత, మహిళా సమూహాలు హాజరయ్యారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలైన తాగునీటి సౌకర్యం, రహదారి మార్గాల అభివృద్ధి, డ్రైనేజ్ సమస్యలు, ఆరోగ్య సేవలు, విద్యా సదుపాయాల లోపాలు తదితర అంశాలపై వారు తమ వినతులను శాసనసభ్యునికి తెలియజేశారు. మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ప్రతి ఒక్క వినతిని ఆలకించి, సంబంధిత శాఖల అధికారులతో తక్షణం ఫోన్ ద్వారా సంప్రదించి, సమస్యల పరిష్కారానికి తగిన ఆదేశాలు జారీ చేశారు.కొన్ని ముఖ్యమైన అంశాలపై తాను ప్రత్యక్షంగా రంగంలోకి దిగుతూ, పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రజల భాగస్వామ్యంతో ప్రజా సమస్యలను విని, వాటి పరిష్కారానికి కట్టుబడి ఉండే పాలనరీతిని చేపడుతున్నట్లు ఆయన వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి రామగుండం నియోజకవర్గాన్ని అభివృద్ధి మార్గంలో నడిపించేందుకు తనవంతు పాత్రను చక్కగా నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు, మున్సిపల్ కార్పొరేటర్లు, పార్టీ కార్యకర్తలు, పోలీసు మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.ఇదే విధంగా ప్రతివారం ప్రజల సమస్యలు స్వయంగా విని, సమాధానాలను అందించడానికి కార్యాలయం ద్వారా ప్రజలకు అందుబాటులో ఉంటామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.



## మెడ్చల్ మల్కాజిగిరి జిల్లా తొలి సీనియర్ తైక్వాండో ఛాంపియన్‌షిప్ - 2025 జనరల్ బాడీ సమావేశం విజయవంతం

తెలంగాణా స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్ (శుభోదయం న్యూస్),జూన్ 30:

తైక్వాండో అకాడమీ, బాపూజీనగర్, బోయిన్‌పల్లి లో జిల్లా తొలి సీనియర్ తైక్వాండో ఛాంపియన్‌షిప్ (క్యోరుగి %ద% పూమ్సే) ఉత్సాహంగా నిర్వహించబడింది. విజేతలు రాష్ట్ర స్థాయి పోటీలకు మెడ్చల్ మల్కాజిగిరి తరఫున ప్రాతినిధ్యం వహించారు. ఈ కార్యక్రమానికి తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ నుండి ముఖ్య అతిథులుగా వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం కృష్ణ,టెక్నికల్ చెర్మన్ పి. నరసింహ ట్రెజరర్ మారుతి హాజరై, విజేతలకు శుభాకాంక్షలు తెలియజేశారు. తైక్వాండో అభివృద్ధికి కోచ్‌లు, క్రీడాకారులు కృషి చేయాలంటూ ప్రోత్సహించారు. ఈ జనరల్ బాడీ సమావేశంలోలి, న్యూ మెడ్చల్ మల్కాజిగిరి తైక్వాండో స్పోర్ట్స్ అసోసియేషన్ కు అధికారిక అనుబంధ పత్రం లభించింది. ఈ సంఘం తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ (ఇండియా తైక్వాండో అనుబంధ సంస్థ) కు అనుబంధితమైన ఏకైక జిల్లా సంఘంగా గుర్తింపు పొందింది. ఈ కార్యవర్గ సభ్యుల్లో ప్రెసిడెంట్ నరేష్ బుర్మా,వైస్ ప్రెసిడెంట్,హన్మంత్ జనరల్ సెక్రటరీ,రాహుల్ వఠోర్ జాయింట్ సెక్రటరీ,హేమంత్ కుమార్,ట్రెజరర్,నరేష్ ఎల్ ఎన్నికయ్యారు.

## బోయిన్పల్లిలో హిందూ స్మశానవాటికలో మౌలిక సదుపాయాల నిర్మాణ పనులకు శంకుస్థాపన

తెలంగాణా స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్ (శుభోదయం న్యూస్), జూన్ 30:




బోయిన్ పల్లి లోని హిందూ స్మశాన వాటికలో మౌలిక సదుపాయాల కల్పనకు తన వంతు కృషి చేస్తానని కంటోన్మెంట్ సీనియర్ నాయకులు ముప్పిడి మధుకర్ అన్నారు. సోమవారం బోయిన్పల్లి లోని హిందూ స్మశాన వాటికలోని మౌలిక సదుపాయాల నిర్మాణ పనులకు కమిటీ సభ్యులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్మశాన వాటికలో మౌలిక సదుపాయాల కల్పనకు తన సొంత నిధులతో సుమారు లక్ష రూపాయల వ్యయంతో మౌలిక సదుపాయాల నిర్మాణ పనులకు కృషి చేస్తున్నట్లుగా తెలిపారు. రాజకీయాల కతీతంగా ప్రతి ఒక్కరు స్మశాన వాటిక అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోయిన్ పల్లి హిందూ స్మశాన వాటిక కమిటీ అధ్యక్షులు కొండల్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఎనుముల విజయ్,రామారావు,రమేష్,శ్రీనివాస్,రాజు,సోను వర ప్రసాద్, వెలంగో,మహేందర్,శ్రీధర్,అనిల్,రాజు,కవిత తదితరులు పాల్గొన్నారు.

## బోయిన్పల్లిలో శ్రీ గణేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

తెలంగాణా స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్ (శుభోదయం న్యూస్),జూన్ 30: కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ తనయుడు ముకుల్ పుట్టిన రోజు సందర్భంగా న్యూ బోయిన్ పల్లి పెన్షన్ లైన్ లోని వాలీబాల్ గ్రౌండ్ లో శ్రీగణేష్ ఫౌండేషన్ తరపున ఉచిత మెగా హెల్త్ క్యాంపు ఏర్పాటు చేశారు. ముఖ్యంగా కంటి ఆపరేషన్ల కోసం లయన్స్ ఐ హాస్పిటల్ మారేడ్పల్లికి రెండు లక్షల రూపాయల విరాళం కూడా అందజేశామని ఎమ్మెల్యే తెలిపారు. లయన్స్ క్లబ్ మరియు మెడికవర్ హాస్పిటల్ సహకారంతో ఏర్పాటు చేసిన ఈ హెల్త్ క్యాంపు కు పెద్ద ఎత్తున హజరైన ప్రజలు వివిధ రకాల వైద్య పరీక్షలు, కంటి పరీక్షలు చేయించుకున్నారు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలుపుతూ ముకుల్ కు తమ ఆశీర్వాదం అందించారు. ప్రైవేట్ హాస్పిటల్స్ లో ఖరీదయిన వైద్యం చేయించుకోలేని వారి కోసం ఉచితంగా వైద్య సేవలు అందించడం కోసం ఈ హెల్త్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగిందని, ముఖ్యంగా కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి కళ్లద్దాలు, ఆపరేషన్లు కూడా ఉచితంగా చేయిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఇందుకోసం గానూ లయన్స్ ఐ హాస్పిటల్ మారేడ్ పల్లికి రెండు లక్షల రూపాయల విరాళం కూడా అందజేసామని, హాస్పిటల్ కు భవిష్యత్ లో కూడా అండగా ఉంటానని అన్ని రకాలుగా సహకరిస్తానని ఎమ్మెల్యే హామి ఇచ్చారు. ఎమ్మెల్యే కుమారుడు ముకుల్ కూడా తండ్రే తనకు ఆదర్శమని ఆయన మార్గంలో నడుస్తూ ప్రజాసేవ లో చేస్తానని, తన తండ్రి మీద చూపిన ఆదరాభిమానాలు తన మీద కూడా చూపాలని సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేయడానికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ముకుల్ కు పలువురు నాయకులు, హెల్త్ క్యాంపు వచ్చిన ప్రజలు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు.



## అడవి అసైన్డ్ భూములు అక్క క్రాంతంపై జిన్నారం తహశీల్దార్ కి ఫిర్యాదు

### -జగన్ రెడ్డి, జిన్నారం మండల బిజెపి అధ్యక్షులు

జిన్నారం, (శుభోదయం న్యూస్)

: జిన్నారం మండలంలోని కొడకంచి శివారులో అసైన్డ్, అటవీ భూములు అన్యా క్రాంతం పై చర్యలు తీసుకోవాలని మండల బిజెపి అధ్యక్షుడు జగన్ రెడ్డి తాసిల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. మంగళవారం బిజెపి అధ్యక్షుడు జగన్ రెడ్డి కొడకంచి శివారులోని 283 నుండి 285 వరకు ఉన్న సర్వే నెంబర్ భూముల్లో అక్రమణాలు జరుగుతున్నాయని ఫిర్యాదు చేశారు. 822 ఎకరాల విస్తీర్ణం గల సర్వే నెంబర్లలో అటవీ అసైన్డ్ భూములు ఉండగా.. కొందరు ఈ భూములు ఆక్రమించారని వాటిపై చర్య జరిపి అసైన్డ్ అటవీ భూములను రక్షించాలని ఫిర్యాదు చేసినట్లు జగన్ రెడ్డి తెలిపారు.

శుభోదయం
ప్రతి అక్షరం..ప్రజా సమరం......!
WWW.SUBHODAYAMDAILY.COM
మంగళవారం 01 జులై 2025

# ఇంటి నంబర్లు, కాలనీల పేర్లను ప్రకటించాలి



### ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్

గోదావరిఖని టౌన్, రిపోర్టర్– సురేష్,(శుభోదయం న్యూస్): రామగుండం నగర పాలక సంస్థలోని 60 డివిజన్ల పునర్విభజన్లకు సంబంధించి జీవో ఎంఎస్ నంబర్ 145 ద్వారా శనివారం రాష్ట్ర పురపాలక శాఖ ఉత్తర్వులు విడుదల చేసిందని నగరంలో ఇటీవల విలీనమైన లింగాపూర్, వెంకట్రావుపల్లి, ఎల్కలపల్లి గేట్, అక్బర్ నగర్ గ్రామాలను కలిపి 60 డివిజన్లుగా విభజిస్తూ కేవలం హద్దులతో కూడిన తుది జాబితా అధికార పార్టీనేతల కు అనుకూలంగానే విడుదల చేశారని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ విమర్శించారు. అనంతరం అయిన మాట్లాడుతూ డివిజన్ల సరిహద్దుల ముసాయిదాకు, తుదిజాబితాకు మధ్య భారీమార్పులు చోటు చేసు కున్నాప్పటికీ తుది జాబితాలో అసలు ఇంటి నంబర్లు, కాలనీల పేర్లకు చోటివ్వాకపోవడం గమనర్హం, ఒక్కో డివిజన్కు కేటాయించిన హద్దుల్లో పొందుపర్చిన ఇంటి నంబర్లు, కాలనీల పేర్లను వెల్లడిస్తేనే 60 డివిజన్లపైన ఒక స్పష్టత వస్తుందన్నారు. రామగుండం నగరంలో 60 డివిజన్ల విభజనపై తుది జాబితాలో డివిజన్ల హద్దులు మాత్రమే ఇవ్వడం గందరగోళం, అయోమయానికి దారితీస్తుందని, ఉత్తరం నుంచి తూర్పు, దక్షిణం, పడమర, తిరిగి ఉత్తరానికి హద్దులు మాత్రమే ప్రకటించడంతో చాలామంది నగరవాసులు డివిజన్ల సరిహద్దులను, బౌండ్రీస్, డివిజన్లను అంచనా వేయలేకపోతున్నారు.డివిజన్లలో ఏ ఇంటి నంబర్ నుంచి ఏ ఇంటినంబర్ వరకు, ఏ కాలనీ అనేది ప్రకటిస్తేనే తుది జాబితాపై ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉంటుందని, తుది జాబితా కూడా తప్పులతడకగా ఉందని కేవలం అధికార పార్టీ నేతలకు అనుకూలంగా టౌన్ ప్లానింగ్ అధికారి అతి ఉత్సాహం ప్రదర్శించి అధికారి కాకుండా అధికారపార్టీ నేతలాగ వ్యవరించారని దానికి ప్రధాన అధికారి కూడా అధికార పార్టీ నేతల మేప్పుకోసమే పనిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు, ఇలాంటి అవినీతి అధికారులు అధికార పార్టీ మెప్పు కోసమే పనిచేసే అధికారుల వాళ్ళ రిజర్వేషన్స్ కు కూడ భంగం కల్గితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. ఇలాంటి తప్పిదాలు చేస్తున్న అధికారులను ఈ ప్రాంతం నుండి అధికారులను బదిలి చేయాలని డిమాండ్ చేసారు. రామగుండం నగర పాలక సంస్థకు నూతన కమిషనర్ నియమించాలని అలాగే అధికార పార్టీ నేతలకు సహకరిస్తున్న అధికారులను బదిలీ చేయాలని లేని యడల మునిసిపల్ ఎన్నికల సమయంలో ఇలాంటి అధికారులు ఉంటే అధికార పార్టీనేతలకు ఏజెంట్ ళ్లుగా వ్యవహరిస్తారని ఆరోపించారు. కావున హద్దుల విషయంలో గందరగోళం సృష్టించకుండా కార్పొరేషన్ డివిజన్ల పునర్విభజనపై తుది జాబితాలో ఉత్తరం, దక్షిణం, తూర్పు, పడమర హద్దులను కాకుండా ఇంటి నంబర్లను, కాలినిలుగా ప్రకటించాలని మరియు తప్పులు దొర్లినట్టు సమాచారం ఉందని వాటిని ఏ విధంగా సవరిస్తారని ప్రశ్నించారు. అధికారుల తీరు పట్ల డివిజన్ల పునర్ విభజన గందరగోళం సృష్టించిన తరుణంలో చాలా మంది ఆశవహులు హై కోర్టును ఆశ్రాయిస్తారని హెచ్చరించారు.

# మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే బాలుర హాస్టల్ బిల్డింగ్ మార్చాలి

### అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల)కమిషనర్ కు వినతి పత్రం

### నేషనల్ హ్యూమన్ రైట్స్ జస్టిస్ మూమెంట్ జిల్లా అధ్యక్షులు వడ్లకొండ మహేందర్



గోదావరిఖని టౌన్, రిపోర్టర్– సురేష్,(శుభోదయం న్యూస్): గోదావరిఖని సప్తగిరి కాలనీ బీసీ వెల్ఫేర్ బాయ్స్ హాస్టల్ విషయమై గోదావరిఖని సప్తగిరి కాలనీ బీసీ వెల్ఫేర్ హాస్టల్ బిల్డింగ్ శిధిలాఅవస్థలో ఉంది. దానికి ఈ వర్షాకాలం చుట్టూ పరిసర ప్రాంతాల్లో వాటర్ ఉండడం ద్వారా విద్యార్థులకు ప్రమాదం కలిగే అవకాశాలు ఉన్నందున వారి తల్లిదండ్రుల సూచనల మేరకు నేషనల్ హ్యూమన్ రైట్స్ జస్టిస్ మూమెంట్ జిల్లా కమిటీ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల కమిషనర్ జె.అరుణశ్రీ కి వినతి పత్రం అందించడం జరుగింది. బిల్డింగ్ కట్టి చాల రోజులు అయినందున బిల్డింగ్ శిథిలావస్తలో ఉంది. దాన్ని రిపేర్ చేయకపోవడం విద్యార్థులకు ఇబ్బందిగా మారింది. వర్షాకాలం ఏదైనా జరిగితే పిల్లలు ప్రమాదానికి గురై అవకాశం ఉందని వారి తల్లిదండ్రులు భయభ్రాంతులకు గురవుతున్నారు. కావున బిల్డింగ్ మార్చి వేరే చోటకి విద్యార్థిని విద్యార్థులకు సురక్షితమైన బిల్డింగ్ చూసి వారిని అక్కడికి చేర్చాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ జస్టిస్ మూమెంట్ జిల్లా కమిటీ సభ్యులు జిల్లా అధ్యక్షులు వడ్లకొండ మహేందర్ గౌడ్, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు నామతాబాద్ కిరణ్ జీ, మశబతుల పవన్ వినతి పత్రం అందించడం జరిగింది.

# రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుని సన్మానించిన బొచ్చు కోమల, బొచ్చు జెమిని





పరకాల నియోజకవర్గం, (శుభోదయం న్యూస్): యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి ని సన్మానించిన యూత్ కాంగ్రెస్ హన్మకొండ జిల్లా వైస్ ప్రెసిడెంట్ బొచ్చు కోమల – జెమిని హనుమకొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కేఆర్ దిలీప్ రాజ్ అధ్యక్షతన హనుమకొండ జిల్లా యువజన కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం హంటర్ రోడ్ లోని కేడం ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డిని శాలువా కండువాతో సత్కరించిన యూత్ కాంగ్రెస్ హన్మకొండ జిల్లా వైస్ ప్రెసిడెంట్ బొచ్చు కోమల – జెమిని

# ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేదలకు ఇండ్లు

### -పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) జూన్– 30:

తమ ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలోనే అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల ముంగటికి తెచ్చిన కాంగ్రెస్ పార్టీని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదించలని ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. సుల్తానాబాద్ మండలం ఐతరాజ్ పల్లి, భూపతిపూర్ గ్రామాల్లో సోమవారం పలు సిసి రోడ్లకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరీ కి సంబంధించి ప్రొసీడింగ్స్ అందజేసి ముగ్గులు పోసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ

ఆరు గ్యారెంటీ ల అమలుతోపాటు రైతులకు రుణమాఫీ, సన్న బియ్యం పంపిణీ, సన్నవడ్లకు బోనస్, ఇసుక ఫ్రీ, కటింగులు లేకుండా వడ్ల కొనుగోలు వంటి ఎన్నో సేవలను అందిస్తున్నట్టు చెప్పారు. అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. నియోజకవర్గ ప్రజలు తన పనితీరును, ప్రభుత్వ పథకాలను చూసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. రాబోయే మూడున్నర సంవత్సరాల కాలంలో మరిన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాలను ముందుకు తీసుకు వెళ్లేందుకు స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీకి చెందిన కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, హౌసింగ్ ఏ ఈ ,జిల్లా లైబ్రరీ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, ఏఎంసీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు,మండల పార్టీ అధ్యక్షులు చిలుక సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# జులై 9న జరిగే సమ్మెలో పాల్గొనండి

### -సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకుల పిలుపు




రామగుండం మండలం, రిపోర్టర్– తిరుపతి, (శుభోదయం న్యూస్): సోమవారం రోజున సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జులై 9న జరిగే సమ్మె విజయవంతం కై గోదావరిఖని ఐ ఎఫ్ టి యు కార్యాలయంలో సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక సమావేశం జరిగింది.

ఈ యొక్క సమావేశంలో సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు హెచ్ ఎం ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ ,ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ, ఏ ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు జీ రాములు,టీ ఎన్ టీ యు సీ రాష్ట్ర నాయకులు ఏడుకొండలు, టీ ఎస్ యు ఎస్ నాయకులు పోగుల శేఖర్. లు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కార్మికుల ప్రయోజనాలకు తోడ్పడుతున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో కార్మికుల మెడకు ఉరితాడు బిగించేలా నాలుగు లేబర్ కోర్లను తీసుక వచ్చిందన్నారు. ఇవి పారిశ్రామికవేత్తలకు కార్పొరేట్ సంస్థలకు కార్మిక వర్గాన్ని తాకట్టు పెట్టి కట్టు బానిసలుగా చేసేందుకు ఉద్దేశించ బడినదన్నారు.నాలుగు లేబర్ కోడు ల రద్దు చేయాలని, బొగ్గు గనులను అమ్మకాలను నిలిపి చేయాలని, కొత్త గనులకు అనుమతి ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, అసంఘటిత కార్మికులకు నెలకు కనీసం వేతనం 30 వేలు చెల్లించాలని పిఎఫ్, ఈఎస్ఐ తదితర చట్టబద్ధ హక్కులు సౌకర్యాలను అమలు చేయాలని తదితర డిమాండ్ల తో జులై 9న సార్వత్రిక సమ్మెకు కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని సింగరేణిలో హెచ్ ఎం ఎస్, ఐ ఎఫ్ టీ యు, టీ ఎస్ యు ఎస్,ఏ ఐ ఎఫ్ టీ యు, టీ ఎన్ టీ యు సీ, ఎస్ జీ కే ఎస్. సంఘాల కూటమి ఆధ్వర్యంలో 17 డిమాండ్లతో కూడిన సమ్మె నోటీసులు సింగరేణి చైర్మన్ బలరాం గారి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ (సెంట్రల్) శ్రీనివాసులు కి అందించడం జరిగిందన్నారు.

సింగరేణి కార్మికులు దేశవ్యాప్త సమ్మెలో భాగస్వాములు కావాలని కార్మిక వర్గ ఐక్యతను చాటాలని సింగరేణిలో పనిచేస్తున్న అన్ని విభాగాల కార్మికులను కోరారు. బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వేట రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని పరిశ్రమలను పరిరక్షిస్తామని కార్మిక వర్గానికి ఎన్నో హామీలు ఇచ్చారని అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలన్నీ అమలు చేయపోగా కోట్లాది ఉద్యోగాలను తొలగించారన్నారు.కరోనా కాలంలో కార్మికులకు తీరని నష్టం చేశారని ప్రజల సొమ్ముతో ఏర్పాటు చేయబడిన రైల్వే ,ఇన్సూరెన్స్, పోర్టులు ఏర్పాటు తదితర ప్రభుత్వ రంగ సంస్థల అన్నిటిని కారుగా చౌకగా తన మిత్రులైన అంబానీ,ఆదానీలకు అమ్మి వేస్తున్నారన్నారు. ఎన్నో పోరాటాలు త్యాగాలతో సాధించిన 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానములో నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చిందన్నారు. దేశంలో సగభాగంగా ఉన్న కార్మిక వర్గాన్ని పారిశ్రామిక వేతలకు, కార్పొరేట్ సంస్థల వద్ద కట్టు బానిసలుగా మార్చే కుట్రలకు ఒడిగట్టిందన్నారు. నాలుగు లేబర్ కోడుల రద్దు, బొగ్గు రంగంతో పాటు దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగ పరిశ్రమల రక్షణ ,ఉద్యోగ భద్రత ,వేతనాల పెరుగుదల, ఉపాధి, దేశ ప్రయోజనాల కోసం కార్పొరేట్ అనుకూల విధానాలను అనుసరిస్తున్న మోడీ పాలనకు వ్యతిరేకంగా జరుగుతున్న సమ్మెలో కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సింగరేణి గని కార్మిక ఐక్యవేదిక నాయకులు ఈ నరేష్, ఐ రాజేశం, ఎస్ రవీందర్ , రాజన్న, జీ మల్లేశం, రాజనర్సి, పి మొండయ్య, రాయపోషం, ఎస్ ప్రసాద్, ఫయాజ్, సంతోష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి




వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో శాంతియుత దీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఉద్యమకారులఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి మాట్లాడుతూ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు.ఈ దీక్ష శిబిరానికి మాజీ వైస్ ఎంపీపీ కుంభం వెంకట్ పాపిరెడ్డి,మాజీ ఎంపీటీసీ వంగాల అశోక్ గౌడ్,జిల్లా కాంగ్రెస్ నాయకుడు బత్తిని సహదేవ్ గౌడ్,బిజెపి రాష్ట్ర నాయకులు బందారపు లింగస్వామి,సిపిఐ కార్యదర్శి చలిగంజి వీరస్వామి,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎల్లంకి మహేష్, బొడిగె సుదర్శన్,బీఆర్ఎస్ నాయకులు ఐటి పాముల ప్రభాకర్, పబ్బు స్వామి గౌడ్,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు దుబ్బ దానయ్య,మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు పెరుమండ్ల యాదగిరి,మండల అధ్యక్షుడు కూచిమల్ల నాగేష్,రాపోలు పవన్ కుమార్,బీసీ సంఘం మండల అధ్యక్షుడు సాయిని యాదగిరి,సంఘాల నాయకులు హాజరై సంఘీభావం తెలియజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చేంతవరకు తమ పూర్తి మద్దతు ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు కళ్లెం లక్ష్మారెడ్డి,చిలుగూరి సత్తిరెడ్డి,సీలోజు శ్రీరాములు,కదిరేని స్వామి,ఐటిపాముల పుష్ప,ఎక్కలదేవి శ్రీనివాస్,కన్నెకంటి శ్రీనివాసచారి,దండ మల్లికార్జున్,కొండూరు సత్తయ్య,ఎదురుగట్ల యాదగిరి,పెద్ద యాదగిరి,సందయ్య, లక్ష్మయ్య,కోమటి సోమయ్య,ఎండి యూసుబ్ తదితరులు పాల్గొన్నారు.

# జులై 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

### -: సిఐటియు

వలిగొండ, మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్): పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని ఈ నెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిఐటి యు జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపల్లి సురేందర్, భవనిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాధారపుమల్లేశం కార్మికులకు పిలుపునిచ్చారు.సోమవారం రోజున వలిగొండ వ్యవసాయ మార్కెట్ యార్డులో భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు మండల జనరల్ బాడీ సమావేశం మండల అధ్యక్షులు సింగారం వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సురేందర్ మల్లేష్ మాట్లాడుతూ కార్మికులు సమరశిల పోరాటాలుద్వారా చేసి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను బిజెపి ప్రభుత్వం రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను ముందుకు తెచ్చింది. ఈ కోడ్ ల వల్ల ట్రేడ్ యూనియన్లను ఉద్యోగుల,కార్మికుల సంఘటిత శక్తిని బలహీనపరుస్తున్నది. కార్మికులు సంఘం పెట్టుకునే హక్కును హరిస్తోంది భవనిర్మాణ కార్మికులు పోరాడి సాధించుకున్న వెల్ఫేర్ బోర్డులో ఉన్న డబ్బులను ఇతర రంగాలకు కేటాయిస్తూ కార్మికులకు అందాల్సినబెనిఫిట్స్ కార్మికులకు ఇవ్వకుండా జాప్యం చేస్తుందని ప్రభుత్వాన్ని విమర్శించారు. దశాబ్దాల పాటు కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను హక్కులనుకాపాడు కోవలసిన బాధ్యత కార్మిక వర్గంపై ఉన్నది. ప్రజల ఆస్తులను కార్పొరేట్లకు దోచిపెడితున్న బిజెపి ప్రభుత్వంపై జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికుల పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల నాయకులు చేకూరి నాగేష్,ఉక్కుర్తి స్వామి,మల్ల బీరప్ప, సుదర్శన్,కలిమిరా సుదర్శన్,సుంకర కృష్ణ,మాసంపల్లి తిరుమలేష్,తోటకూరి మహేష్,చల్ల రాజయ్య,దొడ్డి మురళి,సుంకరి నరసింహ తదితరులు పాల్గొన్నారు



# ఎమ్మెల్యేపై తప్పుడు కథనాలు రాసిన వ్యక్తి అరెస్టు

## -పోలీసులను అభినందించిన కూటమి నాయకులు

జీలుగుమిల్లి, (శుభోదయం న్యూస్) :

పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పై తప్పుడు ఆరోపణలు చేస్తూ తప్పుడు కథనాలు వ్రాసిన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేయడంపై మండల కేంద్రం జీలుగుమిల్లిలో కూటమి నాయకులు పోలీసులను అభినందించారు. అనంతరం జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్ మాట్లాడుతూ ఇప్పటివరకు ఏ ఎమ్మెల్యే చేయనంత అభివృద్ధిని పోలవరం ఎమ్మెల్యే బాలరాజు చేసాడని, ఆయన ఎదుగుదల చూసి ఓర్చుకోలేక కొంతమంది దుష్ట శక్తులు తప్పుడు కథనాలు వ్రాయడం హాస్య స్పదమన్నారు. గెలిచిన్నప్పటి నుండి ఇప్పటి వరకు పోలవరం నియోజకవర్గాన్ని ఎంత అభివృద్ధి చేశారో ప్రజలకు తెలుసని అన్నారు. కానీ ఒక వ్యక్తి రుజువులు లేకుండా తప్పుడు కదనాలు వ్రాసి అవినీతి



ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అని అన్నారు. అభివృద్ధి ప్రదాత బాలరాజు పై తప్పుడు వార్తలు రాసిన వ్యక్తిని అరెస్టు చేయడంపై ప్రజాస్వామ్యానికి న్యాయం జరిగిందని తెలిపారు. ఈ అరెస్టుపై పోలీసులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్లు గడ్డమణుగు రవికుమార్ తెలిపారు. ఎంత గౌరవప్రదమైన వృత్తిలో ఉంటూ పత్రికా విలువలకు మచ్చ తెచ్చే ఇలాంటి తప్పుడు రాతలను ప్రతి ఒక్కరు




ఖండించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడు మండలాల జనసేన అధ్యక్షులు అడపా నాగరాజు, మునిశెట్టి యుగంధర్, గుడెల్లి లక్ష్మీనారాయణ, బుడిపూడి చిరంజీవి, సరిపల్లి సత్యనారాయణ రాజు, కిరణ్, రాయి సుబ్బారావు, రాయి శివాజీ నాయకులు కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# తలుపుల ఎగువపేటలో పెద్ద మకాన్ పీర్ల సమ్మేళన వేడుకలు ఘనంగా ప్రారంభం..

ఉమ్మడి,అనంతపురం జిల్లా బ్యూరో "నరేంద్ర" (శుభోదయం న్యూస్): ఎగువపేటలో పెద్దమకాన్ పీర్లను పురస్కరించుకొని గ్రామస్తుల సమష్టి కృషితోఅత్యంత భక్తిశ్రద్ధలతోసమ్మేళన వేడుకలు ప్రారంభమయ్యాయి. గ్రామంలోని ముస్లిం సోదరులు అంతా కలిసికట్టుగా, స్నేహసౌభ్రాతృభావంతో ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొన్నారు.వైదిక మతాచారాలతో పాటు, ప్రార్థనలు, ప్రత్యేక నిర్వహించగా, పెద్దల మాటలు, మౌలానా ఉపదేశాలు అందరినీ ఆకట్టుకున్నాయి. పిల్లల నుండి పెద్దల వరకు గ్రామం మొత్తం ఒక శుభ పర్వదిన వాతావరణాన్ని సంతరించుకుంది. గ్రామస్థులు అందరూ సమిష్టిగా సహకరించి, సంఘభావంతో ఈ వేడుకలను వైభవంగా నిర్వహించారు.ఈ వేడుకలు మతసామరస్యానికి ప్రతీకగా నిలిచాయి. గ్రామంలో నెలకొన్న ఐక్యత, సాంప్రదాయాలను ప్రతిబింబిస్తూ పీర్ల జాతరను ఉత్సాహభరితంగా ప్రారంభించారు. రాబోయే రోజుల్లో సాంస్కృతిక కార్యక్రమాలు, మజ్లిస్‌లు, సద్యాలు కూడా జరగనున్నాయి.





గ్రామ పెద్దలు, యువకులు అందరూ కలిసి పనిచేయడం ద్వారా ఈ వేడుకలు మరింత అర్థవంతంగా మారాయి. మత, సామాజిక ఐక్యతకు నిలువెత్తు నిదర్శనంగా ఎగువపేట లో పెద్ద మకాన్ పీర్ల వేడుకలు నిలిచాయి

## మంచి వ్యక్తులను కోల్పోవడం బాధాకరం.

### - ఎమ్మెల్యే బండారు

ఆలమూరు,

ఇటీవల తెలంగాణ రాష్ట్రం కోదాడ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఆలమూరు ఎస్సై అశోక్ స్వగ్రామమైన నరసాపురంలో ఆయన కుటుంబ సభ్యులను, ఆలమూరులో కానిస్టేబుల్ బ్లెసన్ జీవన్ కుటుంబ సభ్యులను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పరామర్శించారు. వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఇరువురి కుటుంబ సభ్యులతో చర్చించారు. ఆలమూరులో కానిస్టేబుల్ అవుట్ సైడ్ తదితరుల అంశాలను కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే బండారు దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయాలపై స్థానిక తాసిల్దార్ ప్రకాష్ బాబుతో చర్చించి వారికి న్యాయం చేయాలని ఆయన సూచించారు అనంతరం మీ కుటుంబానికి అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చి రూ.50వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట డిఎస్పి సుంకర మురళీమోహన్ రావులపాలెం రూరల్ సిఐ విద్యాసాగర్, ఎఎస్ ఐ సూర్యచంద్రరావు, తాసిల్దార్ ప్రకాష్ బాబుతో పాటు ఆలమూరు మండల టిడిపి అధ్యక్షుడు ఈదల సత్తిబాబు, వంటిపల్లి పాపారావు, మెర్ల గోపాల స్వామి, వంటిపల్లి సతీష్, ఈదల సత్యనారాయణ చౌదరి (నల్లబాబు), గొడవర్తి బాబి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారీ బైక్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ




పరకాల నియోజకవర్గం (శుభోదయం న్యూస్): వరంగల్ హంటర్ రోడ్డులోని కోడం కన్వెన్షన్ హాల్ లో జిల్లా యువజన కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశానికి హాజరైన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి, రాష్ట్ర ఇంచార్జ్ ఖలీల్ అహ్మద్ ఈ సందర్భంగా వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొరివి పరమేష్ ఆధ్వర్యంలో వరంగల్ ఓసిటి మైదానం నుంచి హంటర్ రోడ్డు లోని కోడం కన్వెన్షన్ హాలుకు బయలుదేరిన భారీ బైక్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గుండేటి నరేందర్, బస్వరాజు శిరీష శ్రీమాన్, ఎఐసిసి యూత్ కాంగ్రెస్ నాయకులు తకళ్లపల్లి సాగరిక, మాజీ కార్పొరేటర్లు జన్ను రవి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోరంటల రాజు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయితీ కార్యదర్శి పై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు

బిట్రగుంట, (శుభోదయం న్యూస్):

బోగోలు మేజరు పంచాయతీలో పంచాయితీ కార్యదర్శిగా పనిచేస్తున్న అబ్దుల్ జహీర్ పై బోగోలు మండల వైసీపీ కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ వార్డు సభ్యుల బృందం సోమవారం జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేసింది. పంచాయితీ కార్యదర్శి బోగోలు పంచాయితీలో కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన నాటినుండి అనేక అక్రమాలకు పాల్పడి పంచాయితీ నిధులు కాజేసాడని, తన కింద పనిచేసే సిబ్బంది ద్వారా లంచాలకు పాల్పడుతున్నాడని, ప్రతిపనికి సర్పంచి వద్ద నుండి కూడా పైకంవసూలు చేస్తున్నాడని అతనిపైతక్షణచర్యలు తీసుకోవాలనికలెక్టరుకులిఖిత పూర్వకవినతిపత్రం సమర్పించారు.జిల్లాకలెక్టరు తాముసమర్పించినఅర్జీపై స్పందించిడివిజన్ లెవెల్ పంచాయితీ అధికారిచే విచారణ జరిపిస్తామని హామీఇచ్చారన్నారు.



# లింగసముద్రం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కట్ట శ్రీనివాసరావు సమక్షంలో సమావేశం





లింగసముద్రం, మండలం రిపోర్టర్ – కే సురేష్ (శుభోదయం న్యూస్ ): లింగసముద్రం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు మరియు మహిళా సంరక్షణ కార్యదర్శులతో మీటింగు ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఒకటి నుంచి 5వ తరగతి వరకు డ్రాప్ అవుట్ విద్యార్థులను గుర్తించి పాఠశాలలో చేర్పించే విధముగా కృషి చేయాలని తెలియజేశారు మరియు ఎంపీడీవో మాట్లాడుతూ 65 సంవత్సరాలు నిండిన వృద్ధులకు వికలాంగులకు ఇంటి వద్దకే డీలర్ల ద్వారా రేషన్ చేరే విధంగా చూడాలని తెలియజేయడం జరిగినది మీటింగునందు మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ శ్రీ శివ కుమార్ మరియు ఎంపీడీవో శ్రీనివాసులు పాల్గొనటం చేయడమైనది

# రియాక్టర్ బ్లాస్ట్ లో 12కి చేరిన మృతులు

### -: 26 మందికి గాయాలు

### -వంద మీటర్ల దూరంలో ఎగిరి పడ్డ కార్మికులు-కుప్పకూలిన అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్

### -కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్- సిగాచీ కెమికల్ పరిశ్రమలో ఘటన

### -సీఎం రేవంత్, కేంద్ర మంత్రి బండి సంజయ్ దిగ్భ్రాంతి

### -ఘటనా స్థలికి మంత్రులు వివేక్, దామోదర రాజనర్సింహ




పటాన్ చెరు, (శుభోదయం న్యూస్): సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పాశమైలారంలోని సిగాచీ కెమికల్ పరిశ్రమలో రియాక్టర్ పేలి 8 మంది దుర్మరణం పాలయ్యారు. 26 మంది తీవ్రగాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఉదయం 9.00–9.30 గంటల మధ్య ఈ ఘటన చోటు చేసుకుంది. స్పాట్ లో ఆరుగురు మృతి చెందారు. ఇద్దరు చికిత్స పొందుతూ కన్ను మూశారు. పేలుళ్ల ధాటికి అడ్మినిస్ట్రేషన్ భవనం కుప్ప కూలింది. ప్రమాదంలో చిక్కుకున్న కార్మికులను కాపాడేందుకు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. 8 ఫైర్ ఇంజిన్లు వచ్చి మంటలు ఆర్పేస్తున్నాయి. రసాయనాలు కాలిపోతుండటంతో ఆ ప్రాంతంలో దట్టమైన పొగలు అలుముకున్నాయి.

ఈ ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్ దిగ్భ్రాంతి



వ్యక్తం చేశారు. ప్రమాదంలో గాయపడ్డ వారికి మెరుగైన చికిత్సలు అందేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఐజీ సత్యనారాయణ ఘటనా స్థలానికి చేరుకొని రెస్క్యూను పర్యవేక్షిస్తున్నారు. గాయపడ్డ 26 మందిలో కొందరు సీరియస్ గా ఉన్నారని చెప్పారు.

మొత్తం షిఫ్ట్ లో 150 మంది కార్మికులు ఉన్నట్టు చెబుతున్నారని వివరించారు. . రెండో బ్లాక్ ను ఓపెన్ చేస్తున్నామని, అందులో ఎవరైనా ఉన్నారా..? అనేది చూడాలని ఐజీ తెలిపారు. సంఘటన స్థలానికి ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చేరుకున్నారు. పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కార్మికశాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి సంఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కార్మికులకు మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు స్పష్టం చేశారు.




**మృతుల సంఖ్య పెరిగే అవకాశం**

సిగాచీ కెమికల్ ఫ్యాక్టరీ రియాక్టర్ పేలిన ఘటనలో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. ఐజీ సత్యనారాయణ కథనం ప్రకారం ఇప్పటి వరకు ఆరుగురు చనిపోయారు. మరో 26 మందిగాయపడ్డారు. వారిలో చాలా మంది పరిస్థితి ఆందోళన కరంగా ఉందని తెలుస్తోంది. మొత్తం షిఫ్ట్ లో 150 కార్మికులు పనిచేస్తున్నారని చెబుతున్నారు. వారిలో 32 మందికి సంబంధించిన వివరాలు మాత్రమే బయటికి వచ్చాయి. మిగతా 118 మంది తప్పించుకున్నారా..? లేక రెండో బ్లాక్ లో ఉన్నారా.? అనేది తెలియాల్సి ఉంది. అడ్మిన్ బ్లా క్ పూర్తిగా కుప్పకూలడం, రసాయన పదార్థాలు దగ్ధమవుతుండటంతో ఘాటైన వాసనలు, దట్టమైన పొగలతో ఆ ప్రాంతంలో ఇబ్బందికర పరిస్థితి నెలకొంది. స్థానికులు కూడా ఇబ్బంది పడుతున్నారు.

# శేష జీవితం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలి

### -: పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ

ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) జూన్ –30:

రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో సుధీర్ఘకాలంగా విధులు నిర్వహించి నేడు ఉద్యోగవిరమణ పొందిన పోలీస్ అధికారులను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ఘనంగా సత్కరించారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఏర్పాటు చేసిన కార్యక్రమములో ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులు ఎస్.ఐ కె. వెంకటేశ్వర్ రావు, ఎన్ చంద్రశేఖర్, ఎం. అంజయ్య ఆర్ఐ లను పోలీస్ కమిషనర్ పూలమాల వేసి శాలువాతో ఘనంగా సత్కరించడంతో పాటు, వారికి జ్ఞాపికలను అందజేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. సుదీర్ఘ కాలం క్లిష్టమైన పరిస్థితుల్లో సమర్థవంతంగా విధులు నిర్వహించి ప్రస్తుతం పదవీవిరమణ చేస్తున్న పోలీస్ అధికారులు వారి పదవీ సమయంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కోవడంతో పాటు, కొన్ని సమయాల్లో శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వహించి. వీరు భవిష్యత్తు తరం పోలీసులకు స్పూర్తిదాయకంగా నిలుస్తారని, ఉద్యోగవిరమణ చేసిన పోలీసు అధికారులు తమ ఆరోగ్యం కోసం నిరంతరం యోగ లేదా వ్యాయామాన్ని కొనసాగించడంతో పాటు, వారి కుటుంబ సభ్యులతో సమయాన్ని కేటాయించాలని శేష జీవితం కుటుంబ సభ్యులు పిల్లలతో హాయిగా ఆనందోత్సవాలతో జీవితం గడపాలని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మల్లారెడ్డి, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ శ్రీనివాస్, సిసి ఆర్ బి ఇన్స్పెక్టర్ సతీష్, ఆర్ఐ లు దామోదర్, మల్లేశం, వామన మూర్తి, శ్రీనివాస్, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లకుంట పోచ లింగం తో పాటు పదవీవిరమణ పొందిన పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

